# 7

# మెల్కీసెదెకు యొక్క అద్భుతకరమైన యాజకత్వము

## (7:1-28)

మెల్కీసెదెకును ఇదివరకే పరిచయము చేసిన మీదట (5:6, 10; 6:20), రచయిత మెల్కీసెదెకు మధ్యగల పోలికలను సవివరంగా చర్చిస్తున్నాడు. ఏది ఏమైనా, ఉద్ఘాటన, క్రీస్తుపై ఉన్నది, మెల్కీసెదెకుపై లేదు. క్రీస్తు మెల్కీసెదెకును పోలినవాడు కాడు, "కాని మెల్కీసెదెకు క్రీస్తును పోలినవాడై యున్నాడు."[1]

దేవుని యెదుట మెల్కీసెదెకునకు గల అసాధారణమైన స్థానము ఆదికాండము 14:17–20లో నివేదింపబడి యున్నది, మరియు ఆయన యాజకత్వము కీర్తనలు 110:4లో పేర్కొనబడింది. గణనీయమైన ఈయన పాత నిబంధనలో మరెక్కడను ప్రస్తావింపబడుట లేదు, క్రొత్త నిబంధనలోనైతే హెబ్రీ పత్రికలో మాత్రమే పేర్కొనబడియున్నాడు.

పాత నిబంధన ప్రధానముగా క్రీస్తు కేంద్రీకృతమైయున్న బైబిలులోని భాగమనే విషయాన్ని మనము చూడగలుగునట్లు హెబ్రీ పత్రికలో ఉల్లేఖింపబడిన లేఖనము మనకు సహాయకరంగా ఉంటుంది.[2] మెల్కీసెదెకు యొక్క యాజకత్వము క్రీస్తు వహించిన యాజకత్వ పాత్ర గూర్చిన పరిజ్ఞానమును మనకు సమకూర్చుతుంది. క్రొత్త యాజకత్వము మర్మసహితమైన ప్రాచీన యాజక/రాజ "క్రమ ప్రకారమైనదై" యున్నదని చెప్పబడుతుంది; వివరించాలని రచయిత కోరుతున్నది ఈ రెండు యాజకత్వముల మధ్య గల ఒక పోలిక కలదు.[3] "ఒకడు దానంతటి అదే నిత్యమైనదై యున్న నమూనాను కలిగియుండనేరడు, ఏలయనగా అలా ఉన్నట్లయితే వాడు అసలైన దానినే కలిగియుంటాడు, నమూనాను కాదు."[4] పాత నిబంధనలోని నమూనాల ఆలంబనము లేకుండా, రచయిత క్రీస్తు యొక్క ప్రధాన యాజత్వము గూర్చి హెబ్రీయులు అడుగుచుండిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయాడు.

వారి ప్రభువైన యేసుకు సంబంధించిన ఈ "బలమైన అహారము" గూర్చిన భావములోనికి ప్రవేశించుట ద్వారా పాఠకులు వారి ఆత్మసంబంధమైన అలసత్వమును జయించగలుగునట్లు రచయిత వారికి సహాయం చేయుచుండెను. 5:11–6:8లో గల గద్దింపు వారు క్రీస్తు ప్రధాన యాజకత్వము విషయమైన ప్రధానాంశము గూర్చి కడు జాగ్రత్తతో కూడిన శ్రద్ధను చూపించవలెనని వారిని విన్నవించి యుండవలసింది. తన సామ్యము సంపూర్తియైనదై యుండునట్లు చూచుకొనుటకు రచయితకు ఈ రెండు కథనములు ఆదికాండము 14లోని నేపథ్యం మరియు కీర్తనలు 110:4లోని మెస్సీయా సంబంధమైన జోడింపు – అవసరమై యుండినవి.

అబ్రాహాము మెల్కీసెదెకు కంటె అనగా, క్రీస్తు యాజకత్వమునకు అగ్రగామిగా

ప్రయోజనపడిన వాని కంటె, అల్పమైనవాడైయుండెను. ఈ సత్యము అబ్రాహామునకు మాత్రమేగాక, లేవీ మరియు అహరోనుకు మించిన క్రీస్తు యొక్క అతీతత్వమును స్పష్టంగా చూపిస్తుంది. క్రీస్తు యొక్క దైవికమైన ప్రధాన యాజకత్వము గూర్చి హెబ్రీ పత్రిక పాఠకులు ప్రేరేపింపబడిన ఏ ఇతర ప్రతినిధి లేదా రచయిత ద్వారా అంతకు మునుపు వినలేదన్నట్టు అగుపిస్తుంది. 7:1లో గల పదవిన్యాసమును గమనించండి. కీర్తనలు 110లో పేర్కొబడిన మెస్సీయతో వారెరిగిన యేసును అవి జోడించలేదని స్పష్టమవుతుంది. ఏది ఏమైనా, రెండు యాజకత్వములు – మెల్కీసెదెకు యొక్క మరియు క్రీస్తు యొక్క – నీతి మరియు సమాధానము, మరియు వాటి అనంతమైన స్వభావము ద్వారా వాటి గుణగణములతో సన్నిహితముగా ముడిపడియున్నవి.

### అబ్రాహాము మరియు మెల్కీసెదెకు (7:1–10)

**[1-3]రాజులను సంహారముచేసి, తిరిగి వచ్చుచున్న అబ్రాహామును ఎవడు కలిసికొని అతనిని ఆశీర్వదించెనో, యెవనికి అబ్రాహాము అన్నిటిలో పదియవవంతు ఇచ్చెనో, ఆ షాలేము రాజును మహోన్నతుడగు దేవుని యాజకుడునైన మెల్కీసెదెకు నిరంతరము యాజకుడుగా ఉన్నాడు. అతని పేరుకు మొదట నీతికి రాజనియు, తరువాత సమాధానపు రాజనియు అర్థమిచ్చునట్టి షాలేము రాజని అర్థము. అతడు తండ్రిలేనివాడును తల్లి లేనివాడును వంశావళి లేనివాడును, జీవితకాలమునకు ఆదియైనను జీవమునకు అంతమైనను లేనివాడునైయుండి దేవుని కుమారుని పోలియున్నాడు.**

**[4]ఇతడెంత ఘనుడో చూడుడి. మూలపురుషుడైన అబ్రాహాము అతనికి కొల్లగొన్న శ్రేష్ఠమైన వస్తువులలో పదియవ వంతు ఇచ్చెను. [5]మరియు లేవి కుమాళ్లలోనుండి యాజకత్వము పొందువారు, తమ సహోదరులు అబ్రాహాము గర్భవాసమునుండి పుట్టినను, ధర్మశాస్త్రము చొప్పున వారి యొద్ద, అనగా ప్రజలయొద్ద పదియవవంతును పుచ్చుకొనుటకు ఆజ్ఞను పొందియున్నారు గాని [6]వారితో సంబంధించిన వంశావళి లేనివాడైన మెల్కీసెదెకు అబ్రాహామునొద్ద పదియవవంతు పుచ్చుకొని వాగ్దానములను పొందినవానిని ఆశీర్వదించెను. [7]తక్కువవాడు ఎక్కువ వానిచేత ఆశీర్వదింపబడునను మాట కేవలము నిరాక్షేపమైయున్నది. [8]మరియు లేవిక్రమము చూడగా చావునకు లోనైనవారు పదియవవంతులను పుచ్చుకొనుచున్నారు. అయితే ఈ క్రమము చూడగా, జీవించుచున్నాడని సాక్ష్యము పొందినవాడు పుచ్చుకొనుచున్నాడు. [9]అంతే కాక ఒక విధమున చెప్పినయెడల పదియవవంతులను పుచ్చుకొను లేవియు అబ్రాహాముద్వారా దశమాంశములను ఇచ్చెను. [10]ఏలాగనగా మెల్కీసెదెకు అతని పితరుని కలిసికొనినప్పుడు లేవి తన పితరుని గర్భములో ఉండెను.**

**వచనములు 1–3.** మొదటి మూడు వచనాలు **షాలేము రాజును** గూర్చిన నివేదికను సారాంశముగా పేర్కొనుచున్నవి. ఆదికాండము 14వ అధ్యాయం పరిచయము చేయుటలేదు మరియు అతని నేపథ్యము గూర్చిన సమాచారమును దాదాపుగా తెలియజెప్పుట లేదు, సరికదా కీర్తనలు 110:4 యొక్క ఉల్లేఖనమును మించి, ఈ అధ్యాయంలో కూడ ఏమియు లేదు. ఇటువంటి **యాజకుడు**/రాజు అతడొక్కడే ఉండెనా, లేక ఇతరులు కూడ ఈ

క్రమములో భాగమై యుండిరా? మెల్కీసెదెకు మరియు అబ్రాహాము రోజుల్లో ప్రపంచంలోని అధిక శాతం ప్రజానీకం విగ్రహారాధికులు మరియు దుర్నీతిపరులునై యుండిరి, కాని షాలేము వంటి నీతిమంతమైన ఇతర చోట్లు కూడ కచ్చితంగా ఉండియుండును.

"మెల్కీసెదెకు" అను పేరునకు హెబ్రీ భాషలో "నా రాజు నీతిపరుడు" అనేది అక్షరార్థమై యున్నది (1-3 వచనములు చూడుము, "నీతికి రాజనియు"). *Melchi* అనే పదం *melek*, అనే పదం నుంచి ఉత్పన్నమవుతుంది, దీనికి "రాజు" అని అర్థం, మరియు *zedek* అనే పదం *tsaddiq*, అనే పదం నుంచి ఉత్పన్నమవుతుంది, దీనికి "నీతి" అని అర్థము.[5] క్రీస్తు, జెకర్యా 9:9, 10 యొక్క నెరవేర్పుగా, "జనములకు సమాధాన వార్త తెలియజేయును" మరియు "నీతిపరుడై" యుండును, ఇదొక నీతిమంతమైన ఏలుబడిని ధ్వనించుచున్నది. ఈయన "నీతి చిగురై" యుండవలెను, అతడు "వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును, భూమి మీద నీతి న్యాయములను జరిగించును." ఆయన యూదాను కాపాడును మరియు సింహాసనాసీనుడై రాజుగాను మరియు యాజకుడుగాను యేలును (యిర్మీయా 23:5, 6; జెకర్యా 6:12, 13).

"షాలేము," "సమాధానము" అని అర్థమిచ్చు హెబ్రీ పదమునకు సమానమైన పదము (1-3 వచనములు చూడండి), ఈ పదము కీర్తనలు 76:2లో సీయోనుతోపాటు గుర్తింపబడుతుంది. జోసీఫస్ మరియు మృత సముద్రపు కాగితపు చుట్టలు ఈ పట్టణమును యెరూషలేముగా నివేదించాయి. మెల్కీసెదెకు క్రీస్తునకు, నిజమైన సమాధానమును తీసుకురానైయుండిన వానికి - నమూనాగా ఉండెను, ఈయన యుద్ధములను మాన్పువాడు మాత్రమే కాదు, కాని దేవుని నుంచి లభించు అంతరంగమందలి సమాధానమును సహితం సమకూర్చువాడై యుండెను. యేసు, "నా సమాధానమునే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రహించుట లేదని" ఘోషించాడు (యోహాను 14:27).

మెల్కీసెదెకు ఒక సాధారణమైన మానవుడుగాక మరేమైనను అయియుండెనని పాత నిబంధనలోని ఏ నిదర్శనమైనను సూచించుట లేదు. ఇది ఆయన గుర్తింపును గూర్చి సుదూర ఊహగానాలను తొలగిస్తుంది. అతని చరిత్రపై పరిశుద్ధాత్మ ముసుకు కప్పాడా అన్నట్టు అగుపిస్తుంది, జన్మము మరియు మరణమునకు సంబంధించినంత వరకు అతడు క్రీస్తునకు ఒక నమూనాయై యుండునట్లు ఇది అతనికి సామర్థ్యమును సమకూర్చింది. ఈ యాజకుడు మెస్సీయకు ఒక అలంకారము/నమూనా అయియుండెనని ఆదికాండం 14వ అధ్యాయం ఎటువంటి సూచననైనను సూచించుట లేదు, కాని కీర్తనలు 110:4 అతని గూర్చిన ప్రవచనాత్మకమైన సంకేతమును బయలుపర్చుతుంది. కీర్తనలు 110:1, దేవుని కుడిపార్శ్వమున సింహాసనాసీనుడైన క్రీస్తు యేలుబడిని గూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనమై యున్నదని పేతురు ఉల్లేఖించి చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:34).

మెల్కీసెదెకు **అబ్రాహాము** చేత బహు గొప్పగా గౌరవింపబడినాడు, అతని పని దశమ భాగమును (**కొల్లగొట్టబడిన సొమ్మంతటిలో పదవ వంతు**) పుచ్చుకోడానికి యోగ్యమైనదని పరిగణించాడు. హెబ్రీయుల పితరుడు మెల్కీసెదెకునకు ఈ అర్పణ ఎందుకిచ్చినట్టు? ఆదికాండం 14:22-24లో, ఆయన దేవునితో చేసికొనిన ప్రమాణం ప్రకారం, తన కోసం అతడేమియు తీసికొనడని అబ్రాహాము చెప్పుతున్నాడు. తన అర్పణను మెల్కీసెదెకునకు అర్పించడం, దేవునికే అర్పించవలసి యుండినదని తెలియజెప్పెడి నియమమేదియు ఉన్నట్టు

మనకు తెలియదు. ఏది ఏమైనా, పితరుల యుగములో దేవుని యెడల ఆయనకుండిన భయభక్తులను పాటించుచుండుటనుబట్టి అబ్రాహాము ఇలా చేసాడని స్పష్టమవుతుంది.[6] దేవుని ఆరాధించడానికి ఒక పద్ధతి ఉండిందనియు, ఈ పద్ధతి ప్రకారం దేవుని చేత ప్రతిష్ఠింపబడిన వారు యాజకులుగా ఉంటూ ఆరాధనలను నడిపించుచుండిరనే విషయాన్ని ఈ వాస్తవము సూచిస్తుంది. యోబు మరియు యిత్రో (మోషే యొక్క మామ; నిర్గమకాండము 3:1; 18:1–27) ఇదే కోవకు చెందినవారై యుండుట సాధ్యమే. ఇటువంటి ఆరాధనా విధానం చరిత్రలో ఎప్పుడు ఆగిపోయిందో, కచ్చితంగా మనము చెప్పలేము, కాని క్రీస్తు రాక మునుపు కొంత కాలం క్రితం ఇది జరిగియుంటుందని చెప్పుకొనవచ్చు. క్రీ.శ మొదటి శతాబ్దము నాటికి, మోషేను లేదా వారి హృదయముల నెడు పలకలపై కొంత మేరకు వ్రాయబడిన ధర్మశాస్త్రమును అనుసరించుచు నీతిమంతులైన అన్యజనులు కొందరుండినప్పటికిని, అధిక సంఖ్యాకులు దేవుని త్యజించారు; తత్ఫలితంగా, ఆయన వారిని త్యజించాడు (రోమీయులకు 1:18, 24, 28; 2:14, 15 చూడుము).

యూదు విధానంలో యాజకుడుగా నియామకము చేయబడు నిమిత్తము నీతిమంతమైన జీవితం మాత్రమే గాక వంశానుక్రమము కూడ అవసరమై యుండినవి (హెబ్రీయులకు 5:4–6). కచ్చితమైన రికార్డులు నిర్వహింపబడుచుండినవి గనుక లేవీ వంశము నుంచి యాజకులై యుండినవారు వంశపారంపర్యము యొక్క జాడను ఆ రోజుల్లో సులభంగా కనుగొనవచ్చు. వారి వంశపారంపర్యమును సరైన విధంగా రుజువుపర్చుకొనలేకపోయినవారు, విషయాన్ని రుజువు చేసేంత వరకు అధికార పూర్వకమైన యాజకులై యుండలేకపోయారని ఎజ్రా 2:62, 63 మరియు నెహెమ్యా 7:63–65 స్పష్టం చేయుచున్నవి. ఏది ఏమైనా, మెల్కీసెదెకు యాజకత్వ గోత్రమై యుండిన లేవీ వంశమునకు చెందినవాడు కాదు మరియు ప్రధాన యాజకత్వము చేపట్టిన అహరోను కుటుంబమునకు చెందినవాడు కూడ కాదు. దేవుని లేఖనముల సందర్భములోనైతేనేమి లేదా దేవునికి లోబడుటకు మనము చేపట్టు మన చర్యల సందర్భములోనైతేనేమి, లేఖనములలో లేని దానిని సత్యముగా పరిగణించ కూడదనే విషయాన్ని మెల్కీసెదెకునకు వంశావళి లేకపోవుట నొక్కివక్కాణించుచున్నది. ఈ విషయాన్ని రూఢిపర్చడానికే, రచయిత వంశావళి లేనివాడు *agenealogētos*, అనే మాటలను ప్రయోగించాడు, ఇది గ్రీకు సాహిత్యంలో మరెచ్చటనైనను కనుగొనబడలేదు. లేవీ వంశానుక్రమమైన యాజకత్వము మరియు **వంశాను క్రమము లేని** క్రీస్తు యొక్క యాజకత్వ ఆవశ్యకతల కొరకు అవసరమై యుండిన సరైన వంశావళి మధ్య ఆయన చేపట్టిన తన తారతమ్యమును బలపర్చుకోడానికి దీనిని హెబ్రీ పత్రిక రచయిత కొత్తగా కల్పించియుండవచ్చు, యాజకులకు సంబంధించినంత వరకు నూతనంగా ఆవిష్కరింపబడిన అభిప్రాయమై యుండింది.

కాబట్టి, మెల్కీసెదెకు యాజకత్వ క్రమములో **తండ్రిలేనివాడును** మరియు **తల్లిలేనివాడునై** *యుండెననేది విదితమయ్యింది.* ఒకని తలిదండ్రుల వివరాలు నమోదు చేయబడనట్లయితే వాడు "తండ్రిలేనివాడని" రోమీయులు చెప్పుకొనుచుండిరి. యూదులైతే ఒకని తలిదండ్రులెవరో తెలియని వానిని లేదా సంబంధిత వంశావళుల్లో వాని పేరు లేనట్లయితే వాడు తల్లి లేదా తండ్రి లేనివాడని ఎంచారు.[7] క్రీస్తునంగీకరించిన అన్యజనుడు తండ్రిలేనివాడని యూదు మత బోధకుడు (రబ్బీ) చెప్పేవాడు.[8] అతడు యాజకుల

కుటుంబములో పుట్టినవాడేననియు, అవసరమైతే ఈ విషయాన్ని తాను ప్రజా రికార్డుల సహాయంతో రుజువు చేయగలడనియు జోసీఫస్ తన పాఠకులకు తెలియజెప్పాడు.[9]

మెల్కీసెదెకు పాత నిబంధనలో పేర్కొనబడిన తొలి యాజకుడై యున్నాడు. అతడు మానవ రూపంలో ఉన్న క్రీస్తు అయియుండెననే చిత్రవిచిత్రమైన అభిప్రాయం, అతడు **దేవుని కుమారుని వలె చేయబడెనను** వాజ్ఞ్మాలము చేత తొలగింపబడింది; ఆయన *వలె* ఉండుటనుబట్టి, అతడు అదే వ్యక్తియై యుండలేకపోయాడు. ఆయన కేవలము ఒక "మానవుడై" యుండెను (వచనము 4). మెల్కీసెదెకు దేవుని కుమారుని పోలి యుండెను, కాని అతడు దేవుని కుమారుడు కాదు. యాజకుల సంతానములో మెల్కీసెదెకు పేరు నమోదు చేయబడినట్టుగా లేనందు వలన, మన ప్రభువు యొక్క యాజకత్వమునకు అతడు ఒక నమూనాగా పనికివచ్చుననేది అసలు విషయమై యున్నది. అతడు లేవీ వంశస్థుడు కాదు కాని అబ్రాహాము చేత ఒక యాజకుడుగా ప్రత్యక్షంగా గౌరవింపబడినందు వలన, మెల్కీసెదెకు యేసు యొక్క యాజకత్వమునకు ఒక పూర్వప్రమాణమును ఏర్పాటు చేసాడు. దాదాపు ఐదు వందల సంవత్సరముల తరువాత, ఈ క్రమములో మరొకరెవరో వచ్చెదరనే అంతర్భావమును కీర్తనలు 110:4 సూచించినది. మన ప్రభువునకు యాజకత్వమునకు సంబంధించిన తలిదండ్రులు లేకుండినను, ఆయన మన ప్రధాన యాజకుడై యుండు స్థితికి ఈ కొరత ఆయనను అనర్హునిగా చేయనేరదు.

**ఆయన నిరంతరము యాజకుడుగా ఉన్నాడు.** "నిరంతరము" "forever" (7:17, 20–22) మరియు "నిరంతరముగా" "perpetually" (7:3) అనగా, ఈ మాటలు తరచుగా పాత నిబంధనలో వలెనే, ఈ పదము అన్వయింపబడు కాలమందంతటను అని అర్థమిచ్చుచున్నవి. రోమీయులకు "Dictator Perpetuus" అనే ఈ బిరుదును సాధారణ నియంత కంటె ఎక్కువ గౌరవప్రదమైన హోదాగా అన్వయించారు.[10] ఒక నియంత, లేక ఒక కైసరు, నిరంతరము జీవించలేదని వారు తెలుసుకున్నారు; కాని ఒక రోమా సామ్రాజ్యధికారి యొక్క పరిపాలనా కాలపరిమితిని ఏ కట్టడయైనను పరిమితం చేయనందు వలన, అతని యేలుబడి "నిరంతరము" ఉంటుందని ఎంచబడింది.

**వచనములు 4–7.** తూర్పు దేశపు రాజులను ఓడించి లోతును మరియు అతని కుటుంబమును తిరిగి తెచ్చుకొనిన తరువాత, **అబ్రాహాము** యెరూషలేమునకు సమీపమున నున్న ప్రదేశము గుండా పయనించి మరల హెబ్రోనుకు వెళ్లిపోయాడు (ఆదికాండము 14). విజయమునుబట్టి కలిగిన అమితోత్సాహము మరియు యుద్ధములో **కొల్లగొన్న** సొమ్మును వెనుకకు తెచ్చుకొనగలిగి నందువలన కలిగిన మహిమ, విడిపంపబడినవారు ఆయన పట్ల చూపింపబడవలసిన కృతజ్ఞత మరియు గౌరవము కంటె అల్పమైనవిగా ఉన్నట్టు అగుపిస్తుంది (వచనము 4). ఆ కాలములో నిస్సందేహంగా అబ్రాహాము ఆ ప్రదేశంలో మహా ఘనుడుగా ఎంచబడినాడు. అబ్రాహాము దేవునికి తన కృతజ్ఞతను తెలియజేసుకోవాలనుకున్నాడు, గనుక తనకు తెలిసిన ఉత్తమమైన విధానంలో – యెహోవా యొక్క ప్రతినిధి, మెల్కీసెదెకు, "షాలేము రాజు" మరియు "సర్వోన్నతుడగు దేవుని యాజకుడు" – దేవుని పనికి పెద్ద మొత్తమునే ఇచ్చుట ద్వారా తెలుపుకున్నాడు.[11] యాజకుడు/రాజు దేవుని దృష్టిలో తన కంటె గొప్పవాడై యున్నాడని అబ్రాహాము ఎంచాడనే విషయాన్ని ఈ కార్యము బయలుపరచింది (వచనము 7 చూడుము). తన అర్పణను మెల్కీసెదెకునకు

అర్పించుకొని ఆ మీదట యాజకుని ఆశీర్వాదమును స్వీకరించడం ద్వారా అబ్రాహాము దీనిని అంగీకరించాడు. ఈ మనుష్యుని గొప్పతనమును అబ్రాహాము ఎలా ఎరిగియుండెను, ఇది మనము ఊహించుకొనాల్సిందే. అతనికి ఒక ప్రత్యక్షత ఇవ్వబడి యుండవచ్చు, లేదా మెల్కీసెదెకు ఒక యాజకుడుగా దేవుని సముఖమున పరిచారము చేయుచుండెననే విషయం అందరికీ తెలిసినదై యుండవచ్చు.

అబ్రాహాము **పదియవ వంతును** (దశమ భాగము) ఎంపిక చేసుకున్నాడు, ఇది ఆది కాలము నుంచే దేవునికి సామాన్యమైన అర్పణముగా అర్పింపబడుచుండినదై యుండవచ్చు.[12] దశమ భాగము ఇయ్యబడవలెనని మెల్కీసెదెకు అధికారపూర్వకంగా అడుగలేదు, కాని దానిని అంగీకరించాడు మరియు దానికి మారుగా అబ్రాహామును దయతో ఆశీర్వదించాడు. ఇలా చేయడానికి అతనికి దేవుడనుగ్రహించిన అధికారము మరియు శక్తి ఉండినవని స్పష్టమవుతుంది. దేవుని ప్రతినిధిగా, తన సొంత జనుల నుంచి మాత్రమేగాక, యథార్థముగా ఆరాధించుచుండిన వారందరి నుంచి దశమ భాగములను తీసికోడానికి మెల్కీసెదెకునకు హక్కుండినది. లేవీయులకు సంబంధించిన యాజకులు ఇశ్రాయేలీయులు అర్పించిన అర్పణలను మాత్రమే స్వీకరించడానికి అనుమతింపబడియుండిరి.[13] ఇది మెల్కీసెదెకు యాజకత్వము అహరోను యాజకత్వమునకు అతీతమైనదై యుండినదని చెప్పుకోడానికి ఇదొక సూచనయై యుండింది. దశమ భాగములు **లేవి కుమారులకు** (లేవీయులకు) అర్పింపబడుచుండినవి ఎందుకనగా అది దేవుని ఆజ్ఞయై యుండింది (వచనము 5). కాబట్టి. ఈ అర్పణ ఒకని ఇష్టాయిష్టమునకు విడిచిపెట్టబడలేదు; దీనిని దేవుడే నియమించాడు. అబ్రాహాము ఇచ్చిన దశమ భాగం ఆ కాలములో దేవుడు ప్రత్యక్షంగాగాని లేదా నిర్దిష్టముగాగాని ఇచ్చిన ఆజ్ఞ కాదని అగుపిస్తుంది; కొంత శాతమును కానుకగా అర్పించుట ప్రామాణికముగా ఉండిన వాడుకయని అబ్రాహాము ఎరిగియుండెనని స్పష్టమవుతుంది. పదియవ వంతును మెల్కీసెదెకు అంగీకరించాడు ఎందుకనగా దేవునితో కూడ అతని స్థానమేమైయుండెనో అతడెరిగి యుండెను.

**తక్కువవాడు ఎక్కువవాని చేత ఆశీర్వదింపబడునను మాట కేవలము నిరాక్షేపమై యున్నది** అనే మాటలు (వచనము 7) మెల్కీసెదెకు అబ్రాహాము కంటె గొప్పవాడై యుండెనని సూచించుచున్నవి. తక్కువవాడు, యోవాబు వంటు వాడు, "రాజును ఆశీర్వదించినప్పుడు" (2 సమూయేలు 14:22), అతడు పరిపాలకుని పట్ల గౌరవము మరియు మర్యాదగల మాటలు పలుకుచుండెననేది కనబడుతుంది. అబ్రాహాము **మూలపురుషుడై** యుండినప్పటికిని, అబ్రాహాము మెల్కీసెదెకు కంటె తక్కువవాడను విషయం వాస్తవమని తన పాఠకులు అర్థంచేసుకున్నారో లేదో హెబ్రీ పత్రిక రచయిత ప్రశ్నించలేదు. "మూలపురుషుడు" (*patriarchēs*; వచనము 4) అని బిరుదు అబ్రాహాము యొక్క గొప్పతనాన్ని చూపిస్తుంది; యూదు జనుల వ్యవస్థాపకుడుగా ఆయన గొప్ప ప్రాముఖ్యతగలవాడై యుండెనని అది సూచిస్తుంది.[14] మెల్కీసెదెకు "మూలపురుషుని" కంటె గొప్పవాడై యుండినందు వలన, అతని యాజకత్వ క్రమము (క్రీస్తుతో సహా) అబ్రాహాము వంశము నుంచి కలిగిన దాని కంటె గొప్పదై యుంటుంది. ఈ విధంగా హెబ్రీ పత్రిక పాఠకులు యేసు వైపు చూచుటకు బదులుగా లేవీ వంశస్థులకు సంబంధించిన యాజకత్వముపై ఆనుకొని యుండలేకపోయారు.

అబ్రాహాము మెల్కీసెదెకు నుంచి ఆశీర్వాదములను స్వీకరించుట ఈ మూలపురుషుడు మరియు అతని వంశస్థుల తక్కువ స్థానమును కూడ సూచించినది. ఈ ఆశీర్వాదము కేవలము అబ్రాహాము యొక్క సంక్షేమమును కోరిన విషయం కంటె అధికమైనదై యుండింది, ఏలయనగా ఇటువంటి ఆశీర్వాదమును ఎవరైనా ఇవ్వవచ్చు. విశేషంగా, అది దీవించవలెనను దేవుని తాత్పర్యమును ఘోషించడానికి ఉండిన అధికారమును సూచించింది. పితరుల యుగములో అభ్యసింపబడిన ఇదే నమూనా ప్రకారం, ఇస్సాకు మరియు యాకోబు ప్రవచనాత్మకమైన దైవిక నిర్ధేశనము ప్రకారం వారి పిల్లలను ఆశీర్వదించారు (11:20, 21; ఆదికాండము 27; 49 చూడుము). ధర్మశాస్త్రము క్రింద ఉండిన యాజకులు కూడ దేవుని ఆశీర్వాదములను ప్రకటించగలిగి యుండిరి. అబ్రాహామునకు ఇవ్వబడిన ఆశీర్వాదము దీనితో పోల్చబడగలదై యుండవచ్చు. ఇది యేసు తన శిష్యులను ఆశీర్వదించుచున్నట్లు ఉన్నది, ఇది కేవలము వారి గూర్చి దేవునికి వందనములు చెల్లించుటను మించినదై యుండవచ్చు (లూకా 24:50, 51).[15] యేసు ఇచ్చిన ఆశీర్వదము, మెల్కీసెదెకు విషయంలో వలెనే, అబ్రాహాము కంటె గొప్పవాడై యుండి, తన కంటె తక్కువవానిని ఆశీర్వదించినట్లే (వచనము 7), ఒక పైఅధికారి నుంచి అతని కంటె తక్కువవారై యుండిన అనేకులకు అందించబడి యుండును.

**వచనము 8.** మెల్కీసెదెకు మరణము లేదా ఒక యాజకుడుగా అతడు పరమపదించుట గూర్చి బైబిలులో వ్రాయబడలేదు. దానికి బదులుగా, **జీవించుచున్నాడని** రచయిత చెప్పుచున్నాడు. **సాక్ష్యము పొందినవాడు** (*martureē*) అనే మాటలు ఆదికాండములో నున్న గ్రంథ పాఠమునకు ఒక ఆకర్షణయై యున్నవి. ఇదే విధమైన అభివ్యక్తములు హెబ్రీ పత్రికలో ఏడు పర్యాయాలు ప్రయోగింపబడినవి, వీటిలో రెండు పాత నిబంధన ప్రకటనలు ప్రస్తావించుచున్నవి (7:17; 10:15). "రచయిత తన వాఙ్మూలమును అధికార పూర్వకమైన ఒక మూలధారముపై ఆధారం చేసికొనియున్నాడనే ఒక సున్నితమైన విషయాన్ని జ్ఞాపకము చేయుచు," ఇదే విషయం ఇచ్చట కూడ విదితంగా ఉన్నది.[16]

మెల్కీసెదెకు మరణము గూర్చి గ్రంథస్థం చేయబడిన సాక్ష్యము లేకపోవుట లేవీయుల పద్ధతికి తీవ్రమైన తారతమ్యముతో కూడిన విషయమై యున్నది. మెల్కీసెదెకు గూర్చి వ్రాయబడిన వివరములకు సంబంధించినంత వరకు, ఆయన నిరంతరము జీవించుచున్నాడు. అహరోను క్రమము చొప్పున యాజకులుగా పరిచారము చేసిన వారందరు మృతి చెందారు, మరియు వారి మరణముల గూర్చిన వివరములు గ్రంథస్థం చేయబడినవి; కాని మెల్కీసెదెకు క్రమము విషయంలో (ఈ క్రమములో ఇంకా ఇతరులుండిరని భావిస్తూ) ఇలా లేదు. ధర్మశాస్త్రము ప్రకారము ప్రధాన యాజకులుగా పరిచారము చేసిన వారిని గూర్చి జాగ్రత్తగా గ్రంథస్థం చేయబడింది, వారి మరణములకు సంబంధించిన సమాచారము సహితం చేర్చబడింది (1 దినవృత్తాంతములు 6:50–53). ఈ విధంగా గ్రంథస్థం చేయుట ముఖ్యమైన విషయమై యుండింది ఎందుకనగా యాజకత్వము విషయంలో అహరోను కుటుంబికుల మరియు లేవీ గోత్రములోని వంశావళి ఆవశ్యకమై యుండింది. ఏది ఏమైనా, మెల్కీసెదెకు యొక్క వంశావళి, బొత్తిగా అందుబాటులో లేదు.

రచయిత మెల్కీసెదెకు యొక్క భౌతిక జీవితము గూర్చి కాదు గాని, అతడు యాజకత్వము చేయుటకు పరిమితమై యుండిన వ్యవధి గూర్చి మాటలాడుచుండెననే సంగతి మనము

జ్ఞాపకముంచుకొనవలెను. ఈ లోకంలో, **చావునకు లోనైనవారు దశమ భాగములను స్వీకరిస్తారు**. మెల్కీసెదెకు మరణమును గూర్చిన వివరములు లేఖనము తెలియజెప్పడం లేదు గనుక, అతని యాజకత్వము యేసు, మరణించాడు కాని తన యాజకత్వమునకు ప్రారంభోత్సవము చేయడానికి తిరిగి లేచిన వాని యాజకత్వమునకు సరైన సంకేతమై యుండింది. యేసు సజీవుడై యున్నాడని లేఖనములలో గ్రంథస్థం చేయబడి యున్నది మరియు అవి సాక్ష్యమిచ్చుచున్నవి! ఆయన నిత్యజీవముగలవాడై యున్నందు వలన, క్రీస్తు యొక్క యాజకత్వము నిరంతరము కొనసాగుచునేయుండుననేది స్వతఃస్సిద్ధమైన సంగతే.

ఇంత వరకు, మెల్కీసెదెకు యాజకత్వమునకును లేవీయుల యాజకత్వమునకును మధ్య గల తారతమ్యమును మనము చూడలేదు. అబ్రాహాము మెల్కీసెదెకు కంటె తక్కువవాడైనట్లయితే, లేవీయ యాజకత్వము కంటె తక్కువైనదై యుంటుంది. "అతని వాదోపవాదము ఒప్పింపు కలుగజేయునదై యుండునట్లు చేయడానికి, లేవీ తానే అబ్రాహాము ద్వారా పదియవ వంతును అర్పించెనని చెప్పడంలో రచయిత ఒక అత్యంత ప్రాథమికమైన హెబ్రీ భావమును ఇచ్చుట వినియోగించుకుంటున్నాడు."[17]

**వచనములు 9, 10. ఒక విధముగా చెప్పిన యెడల** (వచనము 9) అనే మాటలు, దిగ్భ్రాంతిని కలిగించు అలంకార ప్రకటనలను పరిమితం చేస్తూ అపార్థమనేది జరుగకుండా చూచుకోడానికి గ్రీకు రచయితల చేత ప్రయోగింపబడిన ఒక సామాన్య వ్యక్తీకరణమై యుండింది.[18] సహజంగానే, లేవీ అక్షరాలా **అబ్రాహాము గర్భములో** లేకుండెను; లేవీ, అబ్రాహాము సంతానమై యుండెనను గుర్తింపును వ్యక్తం చేయడానికి ఇదొక అభివ్యక్తమై యుండింది. ఇంకా ఎక్కువ సరిగా చెప్పుకుంటే, "అతడు అప్పటికి ఇంకను పుట్టలేదు" అని అనువదింపబడవచ్చు.[19] అబ్రాహాము యూదు కుటుంబమునకు ప్రధాన ప్రతినిధియై యుండినందు వలన, అతని చర్యలు, ఒక విధంగా చెప్పుకొనిన యెడల, అతని వంశస్థులకు ఆపాదింపబడవచ్చు. రోమీయులకు 5:12-14 మరియు 1 కొరింథీయులకు 15:22లో ఆదాము విషయంలో గల ప్రయోగం ఇదే అన్నట్టు అగుపించుచున్నది. ఆంగ్ల సామాన్య చట్టము నుంచి Albert Barnes ఈ సాదృశ్యమును చెప్పుతున్నాడు: "మారుమూలలలో ఉన్న వంశస్థుడు మరొక వర్గమునకి చెందిన లేదా పేరుగల వంశములో పుట్టిన వంశస్థునికి సన్మానము చేసాడు లేక స్వామిభక్తిని ప్రదర్శించాడనే వాస్తవము, కుటుంబ అల్పత్వము అంగీకరింపబడిన విషయమునకు ఒక రుజువుగా ఎంచబడుతుంది, మరియు ఏదైన ఒక వాదోపవాదములో అది గట్టిగాను మరియు ఔచిత్యముతోను ఉపయోగింపబడవచ్చు."[20] ఇదే విధంగా ఒక తండ్రి కొంత భూమిని అమ్మినట్లయితే, అది సంబంధిత వారసుడే అమ్మినట్లవుతుందనే విషయాన్ని కూడ ఆయన గమనించాడు.

**మెల్కీసెదెకు** క్రమము చొప్పునయైన యాజకత్వము మరియు లేవీ, అనగా తక్కువవాడైన అహరోను వచ్చిన వంశానుక్రమమైన యాజకత్వము మధ్యగల తారతమ్యము, ఈ చర్చలోని అసలైన తారతమ్యమై యున్నది. హెబ్రీ పత్రికలోని అత్యంత ప్రాధాన్యమైన విషయం మెల్కీసెదెకు యొక్క యాజకత్వము/రాచరికము కాదు, కాని క్రీస్తు యొక్క యాజకత్వము మరియు దేవుని ప్రణాళికలో ఆయన వహించిన పాత్రయై యున్నది.

అర్పించాడు తానే ఒక యాజకుడై యుండెననే సహేతుకమైన తర్కము చేయబడవచ్చు ఏలయనగా ఆయన క్రమము తప్పక బలులు అర్పించాడు మరియు దేవునితో

మాటలాడుచుండి సత్సంబంధముగలవాడై యుండెను. అట్లయినను, అబ్రాహాము మెల్కీసెదెకును తన కంటె గొప్పవానిగా పరిగణించాడు. ఇంకా, ఇశ్రాయేలులోని యాజకుల పాత్ర అటుతరువాత సూచించినట్టుగా, ఇతర ప్రజలకును మరియు దేవునికిని మధ్యవర్తిగా కూడ అబ్రాహాము ప్రయోజనకారియై యుండవచ్చు. ఈ విషయం ఆయన తన సహోదరుని కుమారుడైన లోతు విషయంలో దేవుడు తన అనుగ్రహమును ప్రదర్శించాలని అతడు దేవుని వేడుకొనిన సందర్భము సూచించుచున్నది (ఆదికాండము 18:22-33).

క్రొత్త నిబంధన ప్రకారం, క్రైస్తవులు క్రీస్తు రాజ్యములోని యాజకులై యున్నారు గనుక "ఆత్మసంబంధమైన బలులు" అర్పింపవలసి యుంటుంది (1 పేతురు 2:5; ప్రకటన 1:6; 5:10 చూడుము). "పరిశుద్ధులుగా" క్రైస్తవులందరు సమానులే, ఒకరు మరొకరి కంటె గొప్పవారు కారు. ఒకడు చేసే అతి గొప్ప సేవవలనే వాడు దేవుని దృష్టిలో గొప్పవాడై యుండును (మత్తయి 20:25-28). మనమందరము యాజకులమైనప్పటికిని, మన ప్రార్థనలను మరింత ఎక్కువ ఫలసాధకమైనవాటిగా చేయడానికి మన గొప్ప మధ్యవర్తి, క్రీస్తు, సహాయం మనకందరికిని ఆవశ్యకమై యున్నది (హెబ్రీయులకు 4:14-16; 7:25).

## మెల్కీసెదెకు క్రమము ప్రకారమైన క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము (7:11-22)

**11ఆ లేవీయులు యాజకులై యుండగా ప్రజలకు ధర్మశాస్త్రమియ్యబడెను గనుక
ఆ యాజకులవలన సంపూర్ణ సిద్ధి కలిగినయెడల అహరోను క్రమములో చేరినవాడని
చెప్పబడక మెల్కీసెదెకు క్రమము చొప్పున వేరొక యాజకుడు రావలసిన అవసరమేమి?
12ఇదియుగాక యాజకులు మార్చబడినయెడల ఆవశ్యముగా యాజక ధర్మము సహా
మార్చబడును. 13ఎవనిగూర్చి యీ సంగతులు చెప్పబడెనో ఆయన వేరొక గోత్రములో
పుట్టెను. ఆ గోత్రములోనివాడెవడును బలిపీఠమునొద్ద పరిచర్య చేయలేదు. 14మన ప్రభువు
యూదా సంతానమందు జన్మించెననుట స్పష్టమే; ఆ గోత్రవిషయములో యాజకులను
గూర్చి మోషే యేమియు చెప్పలేదు. 15-16మరియు శరీరానుసారముగా నెరవేర్చబడు ఆజ్ఞగల
ధర్మశాస్త్రమునుబట్టి కాక, నాశనములేని జీవముకున్న శక్తినిబట్టి నియమింపబడి,
మెల్కీసెదెకును పోలినవాడైన వేరొక యాజకుడు వచ్చియున్నాడు. కావున మేము చెప్పిన
సంగతి మరింత విశదమైయున్నది. 17ఏలయనగా**

**–నీవు నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున యాజకుడవై యున్నావు**

**అని ఆయనవిషయమై సాక్ష్యము చెప్పబడెను. 18-19ఆ ధర్మశాస్త్రము దేనికిని
సంపూర్ణసిద్ధి కలుగజేయలేదు గనుక ముందియ్యబడిన ఆజ్ఞ బలహీనమైనందునను
నిష్ప్రయోజనమైనందునను అది నివారణ చేయబడియున్నది; అంత కంటె శ్రేష్ఠమైన
నిరీక్షణ దానివెంట ప్రవేశపెట్టబడెను. దీనిద్వారా దేవునియొద్దకు మనము చేరుచున్నాము.
20-22మరియు ప్రమాణములేకుండ యేసు యాజకుడు కాలేదు గనుక ఆయన మరి శ్రేష్ఠమైన
నిబంధనకు పూటకాపాయెను. వారైతే ప్రమాణము లేకుండ యాజకులగుదురు గాని యీయన**

**–నీవు నిరంతరము యాజకుడవై యున్నావని ప్రభువు ప్రమాణము చేసెను; ఆయన పశ్చాత్తాపపడడు**

**అని యీయనతో చెప్పినవానివలన ప్రమాణపూర్వకముగా యాజకుడాయెను.**

హెబ్రీయులకు 7:11-22లో గల వాక్యభాగము, యేసు తప్పుడు వంశావళిగలవాడై యుండినందు వలన ఆయన ఒక యాజకుడై యుండడనే ఆక్షేపణకు ప్రతిస్పందనగా వ్రాయబడి యుండవచ్చు. దైవ ప్రేరేపణ చేత నడిపింపబడి, హెబ్రీ పత్రిక రచయిత ఒక క్రొత్త యాజకత్వము ఒక క్రొత్త నిబంధనలోని భాగమై యుండునని ప్రవచించిన ఒక వాక్యభాగమును ఉపయోగిస్తున్నాడు: కీర్తనలు 110:4. క్రొత్త యాజకత్వము పాత యాజకత్వమునకు ప్రక్క ప్రక్కనే ఉంటుందని తొలి శతాబ్దము నాటి పాఠకులు అనుకొని యుండవచ్చు; పాత యాజకత్వము స్థానములో క్రీస్తు యాజకత్వము చోటు చేసుకుంటుందని వారు హెబ్రీ పత్రిక వ్రాయబడనంత వరకు తెలిసికొని యుండకపోవచ్చు.

**వచనములు 11, 12. యాజక ధర్మము మార్చబడును** అనే భావన (వచనము 12) అనేక మంది యూదులలో క్రైస్తవ్యము పట్ల గొప్ప వైరమును సృష్టించింది. వారు ఎంతో కాలంగా పూజనీయ భావంతో అనుసరించుచుండిన **ధర్మశాస్త్రమునకు** సంబంధించిన మార్పును అంగీకరించడమనేది వారు భరించలేని విషయమయ్యింది.

పాత యాజకత్వము స్థానములో క్రొత్త యాజకత్వము చోటు చేసుకొని పాతది సమకూర్చలేకపోయిన విషయాన్ని - **సంపూర్ణ సిద్ధిని** (వచనము 11) - సమకూర్చుతుంది. ఇటువంటి సంపూర్ణ సిద్ధిలో మానవుడు క్రీస్తు ద్వారా దేవుని యొద్దకు చేరుకొనగల మార్గము సుగమమవుతుంది. ఇచ్చట, హెబ్రీ పత్రికలోని ప్రధాన విషయాన్ని మనము గమనిస్తున్నాము: దేవుని యొద్దకు చేరుటకు మరొక మార్గము లేదు (యోహాను 14:6).

"సంపూర్ణ సిద్ధి" (*teleiōsis*) లో ఒక సంపూర్ణము - కోరుకొనబడుచు నెరవేరిన ఒక ముగింపు, పాత నిబంధనలో లోపించిన ఒక పరిపూర్ణత కలిసియున్నది. **లేవీయుల యాజకత్వము** ద్వారా సంపూర్ణత సాధింపబడవచ్చు గనుక అది అనివార్యమైనదని యూదు ప్రజలు నమ్మారు. నిజముగా, ధర్మశాస్త్రమునకు లేవీయుల యాజకత్వము పునాదియై యుండింది. పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణల విధానము గూర్చిన వారి అభిప్రాయము పొరపాటైనదై యుండిందని - అనగా, ధర్మశాస్త్రము ప్రకారము "ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము" (10:4) అర్పింపబడుట ద్వారా పాప విమోచనము ప్రాప్తించుట సాధ్యం కాదని మనము చదువుతున్న వాక్యభాగము చెప్పుచున్నది.

"సంపూర్ణ సిద్ధి" అనగా పాపరహితమైన పరిపూర్ణత లేదా పాపము విషయంలో గల సకల కోరికలు జయింపబడినవని అర్థం కాదు, కాని పాపములు పూర్తిగా మన్నింపబడి క్షమింపబడినవని అర్థము. లేవీయుల యాజకత్వ విధానము ద్వారా రక్షణ అందుబాటులో ఉండియున్నట్లయితే, దావీదు కాలములో మరొక యాజకత్వ వంశము లేచునని దేవుడు ఎందుకు చెప్పియుంటాడు (కీర్తనలు 110:4 చూడుము)? యూదు యాజకత్వములో గల అసంపూర్ణతను ఇది మనకు తెలియజెప్పుచుండినది. క్రొత్త యాజకత్వము గూర్చిన భావన యూదామతస్థుల ముఖ్య నమ్మకమునకు గొడ్డలిపెట్టై యుండినది! "యాజకత్వమునకు సంబంధించిన నియమములు నిరంతరముగా చట్టబద్ధమైనవై యుండినవని" ప్రజలు అనుకొనుచుండిరి.[21]

ధర్మశాస్త్రము విషయంలో పౌలు ఇదే విధంగా తర్కిస్తూ, అది జీవము నియ్యలేకపోయినదని స్పష్టం చేసాడు (గలతీయులకు 3:21; 2:21 చూడుము). వాస్తవానికి, ఇశ్రాయేలు చరిత్రలోని అత్యంత నీతిమంతులై యుండినవారు సహితం తమంతట తాము

వారిని సంపూర్ణసిద్ధి నొందిన వారిగా చేసుకొనలేకపోయారు (హెబ్రీయులకు 11:39-40). ఈ సమస్యకు క్రీస్తే సమాధానమై యున్నాడు (రోమీయులకు 7:7-25). ధర్మశాస్త్రము లోపల ఈ పరిస్థితికి సరిపడిన పరిష్కారము లేకుండింది, ఏలయనగా సంబంధిత భారము పాపము నుంచి విడుదలను కలుగుజేయుటకు బదులుగా అది పాపము గూర్చిన ఎరుకనే గుర్తుచేయుచుండినది (గలతీయులకు 3:19).

లేవీయులకు సంబంధించిన యాజకత్వ విధానము మోషే ధర్మశాస్త్రమునకు సంబంధించిన యాజకత్వము నుంచి వేరుచేయబడజాలనిదై యుండినందు వలన, ఒకటి మరొక దానిని తీవ్రముగా ప్రభావితము చేయకుండా మార్చబడజాలనిదై యుండింది. ధర్మశాస్త్రమునకు యాజకత్వము ఆవశ్యకమై యుండింది: "యాజకత్వము లేకుండా ధర్మశాస్త్రము ప్రయోజనకరముగా పనిచేయలేకపోయింది."[22] వాస్తవానికి, ధర్మశాస్త్రము లేవీయుల యాజకత్వము ఆధారంగా ఇవ్వబడింది (వచనము 11), ఏలయనగా సీనాయి పర్వతముపై ధర్మశాస్త్రము ఇయ్యబడక మునుపే యాజకత్వము నెలకొల్పబడింది.

మానవ దృష్టికోణం దృష్ట్యా, భిన్నమైన యాజకత్వముతో కూడిన మరొక విధానమును అనుమతించడానికి దేవుడు తన నియమమును మార్చవలసి యుండిందన్నట్టుగా అగుపించవచ్చు. ఏది ఏమైనా, 14వ వచనంలో దేవుని విధానం కనబడుతుంది. క్రొత్త యాజకత్వమునకు సహేతుకంగా క్రొత్త నియమము అవసరమయ్యింది. యాజకత్వము ధర్మశాస్త్రమునకు పునాది మరియు దాని పైనిర్మాణమై యుండింది గనుక, ఈ రెండును కలిసి నిలిచియుండవలసినదే లేదా పతనం కావలసినదే (వచనము 12). ఇది యూదు మతము మరియు దానికి సంబంధించిన పాక్షిక నీతిమత్వారోపణ విషయమైన విధానము గతించిపోవుట గూర్చి క్రొత్త నిబంధనలో ఇవ్వబడిన సుస్పష్టమైన వివరణయై యున్నది. "ఈ నజరేయుడైన యేసు ఈ చోటును పాడుచేసి, మోషే మనకిచ్చిన ఆచారములను మార్చునని వీడు చెప్పగా మేము వింటిమంటూ" సన్హెడ్రిన్ మహా సభ మోపుచుండిన నింద గుర్తింపబడినట్టుగా (అపొస్తలుల కార్యములు 6:14), సంబంధిత ధ్వనింపు ఆది సంఘము ఆరంభమైన నాట నుంచి కూడ విదితమైనదై యుండింది. ధర్మశాస్త్రము యొక్క వాడుకలు మార్చబడవలసినవై యుండినవి. యాజకులలో అనేకులు క్రీస్తునంగీకరించుచుండిన విశ్వాసులగుచుండిరి (అపొస్తలుల కార్యములు 6:7), గనుక సువార్త యొక్క ఈ ప్రాథమిక సత్యమును అంగీకరించడం వారికి చాలా కష్టమై యుండవచ్చు.

ఈ మార్పులోని విశేషమేమిటి? పది ఆజ్ఞలను కాదు, కాని యాజకత్వపు మరియు బల్యర్పణల వంటి శిష్టాచారమైన క్రతువులను మాత్రమే యిక మీదట పాటించవలసిన అవసరత అందులో లేకుండినదని కొందరు నొక్కివక్కాణించుదురు. శిష్టాచార సంబంధమైన నియమము తొలగింపబడినప్పటికిని నైతిక నియమము తొలగింపబడలేదని స్వాధికారంతో చెప్పుచు, "నైతిక" నియమమునకు మరియు "శిష్టాచార సంబంధమైన" నియమమునకు మధ్య గల తారతమ్యమును చూపించడానికి వారు ప్రయత్నిస్తారు. ధర్మశాస్త్రము పాక్షికముగా తొలగింపబడి, మిగిలినదంతా విడిచిపెట్టబడిందనే అభిప్రాయమునకు బైబిలు సంబంధమైన ఆధారమేదియు లేదు. సరికదా, లేఖనములుగాని లేదా ఆది సంఘముగాని ధర్మశాస్త్రమును నైతికమైన, శిష్టాచార సంబంధమైన, మరియు న్యాయశాస్త్ర సంబంధమైన విభాగములుగా విభజించలేదు, "నైతికమైన మరియు శిష్టాచార సంబంధమైన

నియమము ధర్మశాస్త్రమంతయు దేవుని చిత్తమై యున్నదని అంగీకరించిన వారి చేత, సరికదా క్రొత్త నిబంధన రచయితల చేత కాదు, గాని క్రైస్తవ దేవశాస్త్ర విద్వాంసుల చేత కల్పింపబడిందని" F. F. Bruce యుక్తముగా పలికాడు.[23] కొన్ని పర్యాయములు లేఖనములు కీర్తనలను "ధర్మశాస్త్రము"లోని భాగములుగా పరిగణిస్తాయి (యోహాను 10:34; కీర్తనలు 82:6 చూడుము). ధర్మశాస్త్రములోని భాగములు శిష్టాచార సంబంధమైనవని న్యాయసమ్మతముగా వర్గీకరింపబడవచ్చు, కాని మిగిలినదంతా వదిలిపెట్టబడి ఇది మాత్రమే తొలగింపబడిందని ఒకడు స్వాధికారంతో చెప్పకూడదు. "'ధర్మశాస్త్రము' అనేది మోషే ఇచ్చిన సమగ్ర ధర్మశాస్త్రమునకు భిన్నమైనదని సూచించేది ఈ పత్రిక యందంతటను లేశ మాత్రపు సందర్భమైనా లేదని" James Burton Coffman గుర్తించాడు.[24] **ధర్మశాస్త్రములోని మార్పు** నిస్సందేహంగా మోషే ధర్మశాస్త్ర విధానమంతటికిని వర్తిస్తుంది.

7:12తో మొదలై, ధర్మశాస్త్రము క్రీస్తునందు ప్రక్కన పెట్టబడినదని, లేక తొలగింపబడినదని హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక ముమ్మారు ప్రకటించుచున్నది (7:18; 10:9 చూడుము). యూదులై యుండిన క్రైస్తవులు "ధర్మశాస్త్రము నుండి విడుదల పొందిరి" (వచనము 6) మరియు ఆశింపవద్దను ఆజ్ఞతోపాటు (వచనము 7) "ధర్మశాస్త్రము విషయమై మృతము చేయబడిరి" (వచనము 4) అంటూ పౌలు రోమీయులకు 7వ అధ్యాయంలో తర్కించాడు. నిర్దిష్టమైన ఇట్టి నియమము శిష్టాచార సంబంధమైనదై యుండుట కంటె ఎక్కువగా నీతి సంబంధమైనదైయున్నది; అది నిర్వివాదముగా పది ఆజ్ఞలలోని భాగమై యున్నది. యేసు సిలువకు కొట్టివేసిన ధర్మశాస్త్రములోని విషయాలలో పౌలు సబ్బాతును చేర్చాడు (కొలొస్సయులకు 2:14–17). "మరణ కారణమగు పరిచర్య"లో రాతి పలకల మీద వ్రాయబడిన ఆజ్ఞలుండినవి (2 కొరింథీయులకు 3:1–11). ధర్మశాస్త్రము కోరుచుండిన విషయములన్నిటిని సరైన రీతిలో పాటించుట ద్వారా యేసు దానిని నెరవేర్చినప్పుడు అది మొత్తం తొలగింపబడింది (మత్తయి 5:17, 18 చూడుము).

**వచనము 13.** యేసు **గోత్రము** నుంచి వచ్చినవాడు గనుక ఆయన పాపపరిహారార్థమైన బల్యర్పణయై లేదా ఒక బల్యర్పణలు గావించిన ఒక యాజకుడై యుండజాలడని పరిసయ్యులు మరియు యూదుమతస్థులు అనివార్యంగా వాదించియుండవచ్చు. మోషే నియమావళి ప్రకారం లేవీ గోత్రములో నుంచి వచ్చినవారు మాత్రమే యాజకులుగా పరిచారము చేయవచ్చు, మరియు అహరోను కుటుంబికులు గాక మరెవ్వరైనను ప్రధాన యాజకులుగా పరిచారము చేయజాలరు. యేసు యాజకత్వమునకు సంబంధించిన గోత్రములో నుంచి కాదు, కాని రాజ వంశమైన యూదా గోత్రములో నుంచి వచ్చినవాడనేది అందరికి సుపరిచితమైన విషయమై యుండింది. యెరూషలేము దేవాలయము (క్రీ.శ. 70లో) నాశనము చేయబడక మునుపు, ఇటువంటి దస్తావేజులు అందరికి అందుబాటులో ఉండినవి మరియు అవి వాటిని వ్యతిరేకించుచుండిన యూదుమతస్థుల విషయంలో నియమ విరుద్ధము కానివై యుండివని. అలాగైతే, యేసు దావీదు వంశస్థుడను విషయం ప్రతివాదము చేత పడగొట్టబడుటకు మొదటి శతాబ్దములో ప్రయత్నము చేయబడలేదని మనము భావించవచ్చు. యేసు బేత్లెహేములో, దావీదు పట్టణములో, జన్మించునని తెలియజెప్పడం ద్వారా మత్తయి 2:5, 6లో ఈ వంశావళి విషయం అంతర్భావముగా ఇమిడియున్నది. లూకా 3:23–31 మరియు మత్తయి 1:6–16లో గల వంశావళులు

యేసు దావీదు కుమారుడై యుండెనని తెలియజెప్పుతున్నవి, మరియు ప్రకటన 5:5 యేసు "దావీదు చిగురై" యుండెనని ప్రకటించుచున్నది. యేసు యోసేపు యొక్క దత్తపుత్రుడై యుండెనని మత్తయి తన అతర్భావమును తెలుపవచ్చు, అయితే మరియు ద్వారా వచ్చిన వంశావళిని లూకా వర్ణిస్తున్నాడు. యోసేపు కొన్ని పర్యాయములు యేసు యొక్క "పెంపుడు తండ్రి" అని పిలువబడవచ్చు, కాని మరియ గూర్చి తెలిసిన వారందరు యేసును యోసేపు యొక్క దత్తపుత్రుడుగా పరిగణించుటకు ఎక్కువ అవకాశములు కలవు. నిస్సందేహంగా, యోసేపు యేసునకు "దత్తపు" తండ్రియై యుండినందుకు ప్రత్యేకమైన విధంగా గర్వపడి యుంటాడు. ఏది ఏమైనా, "దావీదు కుమారుడు" అనే మాటల్లో రాజ వంశమును సూచించు అంతర్భావము అగుపిస్తుంది.[25]

**వచనము 14.** అనుట స్పష్టమే అనే మాటలు, "అది సంపూర్ణంగా స్పష్టమై యున్నది" లేక, "అది ప్రతి ఒక్కరికి తెలియును" అనే అర్థమిచ్చుచున్నవి (JB). "అది చరిత్రకు సంబంధించిన విషయమై యున్నది" అని Phillips దండాన్వయము చేసాడు. "స్పష్టమైయున్న" ఈ వాస్తవము అనగా, క్రీస్తు "యూదా గోత్రములో పుట్టాడు" అనేది ASV అనువాదములోని అభివ్యక్తము ప్రకారమైనదై యున్నది. ఇచ్చట "యెష్షయి మొద్దు నుండి చిగురు పుట్టును" (యెషయా 11:1) అనే ప్రవచనము పరోక్షంగా సూచింపబడిన విషయముండవచ్చు మరియు దేవుడు "పుట్టించు" "దావీదునకు నీతి చిగురు" (యిర్మీయా 23:5, 6) అనే అభిప్రాయముండవచ్చు. "తత్ఫలితంగా, మన ప్రభువైన యేసుక్రీస్తు యూదా గోత్రములో *పుట్టినవాడనే* నిశ్చయత విలక్షణముగా మెస్సీయకు సంబంధించిన సహజార్థము గలదైయున్నది."[26] ఇచ్చుటి సంపూర్తి తర్కము కీర్తనలు 110:4 చేత సూచింపబడిన వేరొక యాజకత్వ క్రమముపై ఆధారపడినదై యున్నందునుబట్టి, ముందుగా పలుకబడిన ఇట్టి భవిష్యత్ వాక్కును నెరవేర్చినవాడే, కీర్తనలు 110:1 ప్రకారం దేవుని కుడి పార్శ్వమున కూర్చుండుటకు ఆహ్వానింపబడినవాడై యున్నాడు. "యేసు యాజకత్వమునకు సంబంధించిన అధికార పరిచయ పత్రములు నిర్ధరింపబడినవి" అని "మన రచయిత వాదోపవాదములోగల తెలివితేటలు" తేటతెల్లము జేయుచున్నవి.[27]

**ఆ గోత్ర విషయములో యాజకులను గూర్చి మోషే యేమియు చెప్పలేదనేది** పాత నిబంధన ప్రకారం యేసు యాజకుడై యుండజాలడని చెప్పుటకుగల హేతువని తెలియజెప్పబడింది. "'యూదా గోత్రములో నుంచి యాజకులను ఏర్పరచుకొనవద్దు' అని దేవుడు సెలవియ్యలేదు" కాని గోత్రముతో గల సంబంధమును నిశ్చయంగా ఆయన పట్టించుకొనడు గాని తన కుమారునికి ప్రత్యేక ఉపచారమును అనుగ్రహిస్తూ, ఆయన అధికారపూర్వక యాజకత్వ గోత్రములో నుంచి వచ్చినవాడు కాకపోయినప్పటికిని ఆయనను ఒక యాజకునిగా నియమించునని చెప్పుచు, దేవుడు మౌనముగా ఉంటున్నాడని ఒకడు అనుకొనకూడదని రచయిత ఈ విధంగా ప్రదర్శించుచున్నాడు. యేసు లేవీయుడు కాదు; కాని, ధర్మశాస్త్రమును నెరవేర్చినందునుబట్టి, ఆయన పాత క్రతువు చేత నిర్బంధింపబడినవాడు కాదు.

**వచనములు 15-16. మరింత విశదమైయున్న సంగతి** ఏమిటి? దీనికి సంబంధించిన ఇతర ఐదు దృక్పథములను నివేదించిన మీదట, Robert Milligan తన సొంత అభిప్రాయమును వ్యక్తం చేసాడు. సంబంధిత రిఫరెన్సు 7:11-22లో గల

ఆధారాంశ మంతటికి సంబంధించినదై యున్నదనియు, దానిని ఈ క్రింది విధంగా క్రోడీకరించవచ్చుననియు ఆయన చెప్పాడు: "నిజానికి లేవీయుల యాజకత్వ క్రమము, మరియు దీనికి సంబంధించి ఇయ్యబడిన ధర్మశాస్త్రమును కూడ రద్దుచేయడానికి అన్నట్టుగా యాజకత్వములో ఎంతో గొప్ప మార్పు చేయబడింది."[28] వేరొక యాజకత్వము గూర్చి ప్రవచనము ముందుగానే తెలియజెప్పింది (కీర్తనలు 110:4), ధర్మశాస్త్రములో మార్పు చేయబడవలసిందేనని అది యూదు అవగాహన కలిగియుండిన వారికి స్పష్టం చేసింది. ఏది ఏమైనా, క్రొత్తగా వచ్చిన **యాజకుడు మెల్కీసెదెకును పోలినవాడై** యుండెను. మెల్కీసెదెకు దేవుని కుమారుని వంటి వాడై యుండెను, అనగా గ్రంథస్థం చేయబడిన విధంగా, క్రీస్తు అయియున్నట్టుగానే, ఆయన నిరంతరము యాజకుడై యుండెను (7:2, 3). ఏలీయా యోహానునకు ముంగుర్తుగా ఉండినట్టే, మెల్కీసెదెకు యేసునకు ముంగుర్తుగా నుండెను. ముఖ్యమైన ప్రతి విషయంలోను, మెల్కీసెదెకు యాజకత్వ క్రమములో నున్న ఆదర్శమును యేసు నెరవేర్చాడు: "మెల్కీసెదెకు ద్వారా ముందు ఛాయగా ప్రదర్శింపబడిన నైజము క్రీస్తే ..."[29]

లేవీయుల యాజకత్వము ఏ అతీతమైన వ్యక్తిపై కాదు, కాని **భౌతికంగా ఆవశ్యకమై యుండిన** దాని మీదనే ఆధారపడి యుండినది (అక్షరాలా, *sarkinos* అనగా, "శారీరకముగా" లేక "శరీరమునకు సంబంధించిన" అని అర్థం). వంశావళికి సంబంధించిన విషయం అవసరమై యుండింది; అది "ఇహలోకమునకు సంబంధించిన విధానమై" యుండింది (NEB). పాత పద్ధతి యాజకులు శరీర రీతిగా పుట్టిన సంతానమై యుండుట, భౌతికముగా నున్న గుడారము, మరియు జంతు బల్యర్పణల వంటి మతపరమైన బాహ్య విషయాలకు సంబంధించినదై యుండింది. ఈ విధమైన విధానము క్రొత్త నిబంధన క్రైస్తవ్య స్వభావమునకు పరాయి పద్ధతియై యున్నది, అది తన దృష్టిని ఎక్కువగా అంతరంగిక, ఆత్మసంబంధమైన మనిషిపై కేంద్రీకరిస్తుంది.

శక్తి మరియు అధికారమునకు సంబంధించి యేసుకుండిన హక్కు "అంతులేని జీవితముపై" (KJV), లేక నాశనముచేయబడజాలని జీవితమునకుగల శక్తిపై (NASB; RSV; ISV). ఆధారపడినదై యుండింది. ఆయన మన పట్ల సహానుభూతి ప్రదర్శించగలడు ఎందుకనగా ఆయన కొంత కాలము వరకు మన వలెనే శరీరధారియై యుండెను, అట్టి శరీరమునే మనుష్యులు చంపగలిగిరి (2:14, 15; 4:15; 5:7, 8). అట్లయినప్పటికిని, వారు ఆయన ఆత్మను నాశనము చేయలేకపోయారు; ఆయన దేహము సమాధిలో ఉండగా ఆయన పాతాళలోకమందు జీవించాడు; మరణము ఆయనను బంధించి యుంచలేకపోయింది (అపొస్తలుల కార్యములు 2:31). దేవుని సముఖమందు, ఆయన కుడి పార్శ్వమున కూర్చుండి (కీర్తనలు 110:1), మన ప్రతినిధిగా ఆయన నిరంతరము జీవించుచున్నాడు. ఆయన కేవలము చట్టపరమైన హక్కునుబట్టియే కాదు, కాని శక్తి మరియు అధికారమునుబట్టి యాజకుడై యున్నాడు. దేవత్వము యొక్క సర్వ సంపూర్ణత ఆయనయందున్నది (కొలొస్సయులకు 2:9). ఆయన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారిని (7:25) "నిరంతరము రక్షించుటకు" లేక "సర్వస్వమును రక్షించుటకు" (KJV; ASV; NKJV), ఆయన శక్తిగలవాడై యున్నాడు. లేవీయులకు సంబంధించిన యాజకత్వమును నెలకొల్పుచుండిన ఆజ్ఞ బాహ్యమైనది మరియు నశించునదై యుండెను.

అది దేవుడు సిద్ధంగా ఉండిన ఏ సమయంలోనైనా మార్చబడగలదై యుండింది. దీనికి తారతమ్యంగా, "క్రీస్తు జీవము స్వతఃస్సిద్ధమైనది మరియు నశించనిదై యున్నది."[30]

**వచనము 17.** గుడారములోని పని ఒకడు ఏబది సంవత్సరముల వయస్సు దాటిన తరువాత యిక చేయలేనంత బహు ప్రయాసముతో కూడినదై యుండినది (సంఖ్యాకాండము 4:2, 3), కాని యేసు విషయంలో అలా కాదని James Macknight గుర్తిస్తున్నాడు.[31] క్రీస్తు యాజకత్వమునకు గల అసమానత రుజువు చేయబడినదై యున్నది. ఆయన విషయమై **సాక్ష్యము చెప్పబడెను** అనగా, రుజువనేది లేఖనముల వలన కలుగుచున్న అధికారమై యున్నదని అర్థము (సాక్ష్యము చెప్పబడెను; 7:8; "సాక్ష్యమిచ్చుచున్నాడు"; 10:15). మానవులను దేవుని సముఖము లోనికి తీసుకురావలెనను అసలైన ఉద్దేశమును ఆయన యాజకత్వము నెరవేర్చినది. అది సంపూర్ణమైనది, నిత్యమైనది, మరియు మార్చబడజాలనిదై యున్నది.

**వచనములు 18-19. ముందియ్యబడిన ఆజ్ఞ** లేవీయుల యాజకత్వమునకు సంబంధించిన నియమ నిబంధనలని మాత్రమే అర్థమిచ్చుచున్నదని దానిని కొందరు పరిమితం చేయుచుందురు. ఏది ఏమైనా, యాజకత్వము నివారణ చేయబడి యుండుట మోషే ధర్మశాస్త్రమంతటికి కూడ వర్తిస్తుంది. అది ఆడంబరము గలది మరియు మనస్సుకు హత్తుకునే క్రతువై యుండినప్పటికిని, పాత నిబంధన పద్ధతి మనస్సాక్షికి అది నిజమైన సమాధానమును ఇవ్వలేకపోయింది.[32] దాని గొప్ప వైఫల్యము ఆరాధించువానిని దేవుని యొద్దకు తీసుకొనివచ్చుటలో లేకుండింది.[33] పాపము చేయకూడదనియు, ప్రజలు దేవుని యొద్దకు రావలెననియు బోధించుట ధర్మశాస్త్రము యొక్క విశిష్టమైన ఉద్దేశమై యుండింది (గలతీయులకు 3:24). "అతిక్రమములనుబట్టి" ధర్మశాస్త్రము చేర్చబడింది (గలతీయులకు 3:19) మరియు దేవుడు కోరుచున్న పరిశుద్ధతకు తారతమ్యముగా (రోమీయులకు 7:12) పాపము యొక్క స్వభావమేమై యున్నదో తేటతెల్లముగా తెలియజెప్పవలెనను సంకల్పమును అది సాధించింది. ధర్మశాస్త్రము పరిపూర్ణమైనదై యున్నది (కీర్తనలు 19:7) మరియు పాపమనగా ఏమిటో యూదులు స్పష్టంగా తెలిసికొనునట్లు చేయుటలో అది జయప్రదమయ్యింది (రోమీయులకు 7:7). ఏది ఏమైనా, "శరీరమందు అది బలహీనమైనదై యుండింది" (రోమీయులకు 8:3-4); మానవుడు పాపమును జయించగల సామర్థ్యమును అది కలుగజేయలేకపోయింది లేక వానిని పాపము నుంచి విడిపించలేకపోయింది.

పాపముపైని విజయము మరియు దాని నుంచి కలుగు విడుదల క్రీస్తునందు మాత్రమే ప్రాప్తిస్తాయి, ధర్మశాస్త్రము ద్వారా కాదు. అనగా, **ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయలేకపోయిందని** మరొక మాటలో చెప్పుకొనవచ్చు. దానంతట అది ధర్మశాస్త్రము పరిపూర్ణమైదై యుండెను, కాని మానవుని కొరతలను అది పూరించలేకపోయింది ఎందుకనగా అది పాపమునకు అవసరమై యుండిన సంపూర్ణ ప్రాయశ్చిత్తమును సమకూర్చలేకపోయింది. పాత నిబంధనలో ఉంచబడు నిరీక్షణ క్రొత్త నిబంధనలో ఉంచబడగల నిరీక్షణతో సాటి రాదు. పాత నిబంధన ప్రకారము, ప్రజలు విమోచకుని రాక కొరకు మాత్రమే ఎదురుచూడగలుగుచుండిరి. క్రొత్త నిబంధన ప్రకారం, మన కోసం చేయబడిన దానంతటిని గుర్తుచేసికొనుచు మనము ఆనందించగలుగునట్లు

మనము వెనుకకు చూడగలము. ధర్మశాస్త్రము పాపులైనవారికి జీవమునియ్యగలిగియుంటే లేక వారిని పరిపూర్ణులను చేయగలిగియుంటే, క్రీస్తు మరణించినది నిరర్థకమే (గలతీయులకు 2:21; 3:21). ధర్మశాస్త్రము ఆజ్ఞలు గలదైయున్నది, ఒకడు పాపమును అధిగమించి జీవించునట్లు అవి వానిని చాలినంతగా ప్రేరేపింపజాలవు లేక ప్రోత్సహించజాలవు.

ధర్మశాస్త్రము ప్రకారము, దేవుని ఆరాధించువాడు, మారుమనస్సు నొందిన మరియు నమ్మకముగల హృదయముతో, తన అర్పణను తీసికొని వచ్చినప్పుడు, దేవుడు దానిని కృపాసహితంగా "అది యేసు మరణమును సూచించుచున్న దానిగా పరిగణిస్తాడు మరియు విశ్వాసి చేపట్టు విశ్వాసముతో కూడిన చర్య, అబ్రాహాము చర్య వలె, 'నీతిగా ఎంచబడును.'"[34] బల్యర్పణ మాత్రమే చాలదనే విషయాన్ని పాత నిబంధన స్పష్టం చేసింది (కీర్తనలు 51:16, 17; ఆమోసు 5:21 చూడుము).

పాపమునకు పరిహారము నొందినవాడు మాత్రమే దీవింపబడగలడు (కీర్తనలు 32:1, 2). పాత నిబంధన ప్రకారం "సంపూర్ణసిద్ధి నొందిన" వారు భావి ప్రమేయంగల కోణంలో మాత్రమే ఈ లక్ష్యమును సాధించినవారగుదురు ఎందుకనగా వారు విమోచింపబడుటకు క్రీస్తు మరణించాల్సి వచ్చింది (హెబ్రీయులకు 9:15). పాత నిబంధనలో రక్షింపబడినవారి గుర్చి మనము లేఖనములలో చదువునప్పుడు, వారు తమ వ్యక్తిగతమైన సంపూర్ణత లేక నీతితో కూడిన యోగ్యమైన క్రియలు చేయుటవలన కాదు కాని వారి విశ్వాసము వలని కృపచేతనే రక్షింపబడిరనే విషయాన్ని మనము తెలిసికొనవలెను. అబ్రాహాము విశ్వాసము, "అది అతనికి నీతిగా ఎంచబడెను" (ఆదికాండము 15:6), మరియు ధర్మశాస్త్రము ప్రకారము "రక్షింపబడిన" వారందరి విషయంలో కూడ నీతిగా ఎంచబడింది.

ధర్మశాస్త్రము మన "బాలశిక్షకుడు" (*paidagōgos*) అని గలతీయులకు 3:24లో సంబోధింపబడింది. అక్షరాలా, ఈ పదము ఒక పిల్లవానిని వాని శిక్షకుని యొద్దకు తీసికొనివెళ్లు ఒక దాసుని లేదా బానిసను సూచిస్తుంది; ధర్మశాస్త్రము, మన బాలశిక్షకునిగా, మనలను క్రీస్తు నొద్దకు తీసికొని వచ్చింది.

పాపపు హృదయమును క్రొత్త నిబంధన పవిత్రపరచగలదు గనుక, మనము **దేవుని యొద్దకు చేరుచున్నాము**. పాత నిబంధన ప్రకారమైన యాజకులు పరిశుద్ధ స్థలములో ప్రవేశించుచుండగా వారు దేవుని యొద్దకు వచ్చారు. మనము ప్రార్థించు లేదా ఆరాధించు ప్రతిసారి చేయుచున్నది కూడ ఇదే. యేసు రక్తం ద్వారా ఇది ఎలా చేయబడుతుందో హెబ్రీయులకు 10:19–22 తెలియజెప్పుతుంది. పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణలను వాస్తవానికి యేసు రక్త బలియాగము ప్రమాణీకరించింది. క్రీస్తు, మన నూతన ప్రధాన యాజకుడుగా, **శ్రేష్ఠమైన నిరీక్షణను** ప్రవేశపెట్టాడు గనుక తద్వారా మనము దేవుని యొద్దకు చేరగలుగుతున్నాము. వాస్తవానికి, ఆయనే మన నిరీక్షణయై యున్నాడు (1 తిమోతి 1:1).

క్రీస్తు తన యాజకత్వ బలియాగము ద్వారా ఆయన మన కొరకు సాధించగల విషయం హెబ్రీ పత్రికలోని ప్రధానాంశమై. ఉన్నది. నిరీక్షణ అనేది అక్షరము యొక్క ముఖ్య లక్షణమై యున్నది (3:6 చూడుము; 6:11, 18, 19; 7:19; 10:23). మనము దేవుని యొద్దకు చేరునప్పుడు యేసునందు లభించు సమాధానము విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడనివారికి లభించుట లేదు (రోమీయులకు 5:1, 2). మనము బాప్తిస్మమునందు

క్రీస్తు యెడల విధేయతను ప్రదర్శించినప్పుడు విశ్వాసము మనలను పవిత్రము చేస్తుంది (అపొస్తలుల కార్యములు 22:16). ఈ విధంగా పవిత్రము చేయబడినవారు మాత్రమే చెడు మనస్సాక్షి నుంచి విడిపింపబడినవారై యున్నారు మరియు వారు "ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదురు" (4:16).

**వచనములు 20–22.** క్రీస్తు యాజకత్వము లేవీయుల క్రమమునకు సంబంధించిన యాజకత్వము కంటె ఎందుకు అతీతమైనదై యున్నది? ఈ ప్రశ్నకు సమాధానం మనకు ఈ విభాగంలో లభిస్తుంది, పత్రికలోని ప్రధానాంశము దాని ప్రతిస్పందనయై యుంటున్నది. నేడు ఇది మనము పట్టించుకొనవలసిన సంగతై యున్నదా? ఔను, పట్టించుకొనవలసినదే, ఎందుకనగా క్రీస్తునకు వెలుపల నున్నవారు ఎప్పటికీ నశించినవారై యున్నారు. ఇంకను వారి పాపములలో నిలిచియున్నవారు క్రీస్తు ఉండు చోటికి వెళ్లజాలరు (యోహాను 8:21, 24). ఈ సమస్యను ప్రధాన యాజకుడుగా క్రీస్తు చేయు కార్యమే పరిష్కరించగలదు.

దేవుడు "శ్రేష్ఠమైన నిబంధన" గూర్చి మనకు అభయమిస్తున్నాడు, మరియు ఆయన దీనిని **ప్రమాణపూర్వకంగా** చేయుచున్నాడు. "ప్రమాణము చేయబడిన విషయాల నిశ్చయతను మరియు స్థిరతను" చూపించడానికి దేవుడు ప్రమాణమును అరుదుగా ప్రయోగించాడు.[35] దేవుడు పాత నిబంధనలో ముఖ్యమైన ప్రమాణములు చేసాడు, ఉదాహరణ (1) అతని ద్వారా సమస్త జనాంగములకు అందజేయబడు ఆశీర్వాదముల గూర్చి, అబ్రాహాముతో చేసాడు (ఆదికాండము 22:16–18); (2) వారు దేవుని విశ్రాంతిలో ప్రవేశింపరని, తిరుగుబాటుదారులుగా ప్రవర్తించుచుండిన ఇశ్రాయేలీయులతో చేసాడు (ద్వితీయోపదేశకాండము 1:34, 35); (3) అతడు కనాను దేశంలో ప్రవేసించడని, మోషేతో చేసాడు (ద్వితీయోపదేశకాండము 4:21); మరియు (4) అతని సంతానము మరియు అతని సింహాసనము నిరంతరము నిలిచియుండునని, దావీదుతో చేసాడు (కీర్తనలు 89:3, 4).

దేవుడు ప్రమాణం చేసాడంటే, ఆయన వాగ్దానము చేసిన విషయాలను ఆయన నెరవేర్చునని ఉద్ఘాటనాపూర్వకంగా నిశ్చయపర్చుచుండెనని అర్థం. పాత నిబంధన ప్రకారమైన యాజకత్వము ప్రామాణికత్వమైనదని ఒట్టుపెట్టుకొనుచు దేవుడు ఎటువంటి ప్రమాణమునైనను చేయలేదు. లేవీయ యాజకత్వము దేవుని దీర్ఘకాలిక ప్రణాళికల విషయంలో ఆవశ్యకమైనదై యుండలేదు, గనుక అది మార్చబడగలదై యుండింది, మార్చబడింది. యాజకత్వము పాత నిబంధనతో వేరుచేయబడజాలని సంబంధంగలదై యుండినందునుబట్టి, అది మార్చబడగలదై యుండినది, అందువలన ధర్మశాస్త్రము సహితం మార్చబడగలదయ్యింది.

ఈ వచనములు కీర్తనలు 110:4లోని మొదటి భాగమును ఉల్లేఖించి చెప్పుచున్నవి, ఇది 17వ వచనంలో విడిచిపెట్టబడింది: **నీవు నిరంతరము యాజకుడవై యున్నావని ప్రభువు ప్రమాణము చేసెను; ఆయన పశ్చాత్తాపపడడు.** క్రీస్తు యాజకత్వము మెల్కీసెదెకు వంటి యాజకత్వమై యున్నదని దేవుడు ప్రమాణము చేయుచున్నాడు. ధర్మశాస్త్రము మరియు యాజకత్వము యొక్క మార్పు విషయమై ఆయన ప్రమాణము చేసాడు గనుక, దేవుడు "పశ్చాత్తాపపడడు." రక్షణ తెచ్చునది మరియు దేవుని యొద్ద విజ్ఞాపనము చేయుటకై అవసరమగు అవకాశమును ఇచ్చునదైన ఈ నూతన యాజకత్వము కోరబడదగు ఆత్మసంబంధమైన గొప్ప విలువగల దేనినైనను విడిచిపెట్టుటలేదు.

దేవుడు ఒక మాట పలికాడంటే, ఆ మాట చేయబడిన కార్యముతో సమానమైనదై యుండింది. యేసు మాట మాత్రము సెలవియ్యగానే దూరములో ఇంటిలో పడియుండిన రోమీయ శతాధిపతి యొక్క దాసుడు స్వస్థతనొందాడని లూకా 7:6–10 చూపించుచున్నది. యేసు గూర్చిన ఆ వాస్తవమును ఈ శతాధిపతి గుర్తించాడు గనుక, ఇతనికుండిన విశ్వాసం ఇశ్రాయేలులోనైనను లేకుండినంతటి బలమైనదని మన ప్రభువు ఎంచుతున్నాడు. ఈ అధిపతి దేవుని మాటకిచ్చే ప్రాముఖ్యతను యేసు మాటకు కూడ ఇచ్చాడు. మనము కూడ ఇలాగే చేయవలసియున్నది.

దేవుడు ప్రమాణం చేసాడంటే, ఆ విషయంలో ఆయన పశ్చాత్తాపపడడు లేక తన మనస్సు మార్చుకొనడు, అయితే ఆయన షరతులతో కూడిన కొన్ని సందర్భాలలో అప్పుడప్పుడు తన మనస్సును మార్చుకున్నాడు. క్రీస్తు యాజకత్వమును మించినది ఏదియును లేదు; సరికదా ఆయన యాజకత్వము స్థానమును మరేదియును తీసికొనలేదు. ఆయన "నిరంతరము" యాజకుడై యున్నాడని హెబ్రీ పత్రికలోని 7వ అధ్యాయం ముమ్మారు సెలవిస్తుంది (వచనములు 2–3, 17, 20–22). ఇది దేవుని కృపకు సంబంధించిన చిట్టచివరి దైవవిధానమై యున్నది; దీనికి ఆవల నిత్యత్వము మినహా మరేదియును లేదు, ఇది ఒక "యుగముగా" లెక్కించబడజాలదు. క్రైస్తవ యుగమునకు ఆవల వెయ్యేళ్ల పరిపాలనకు తావు లేదు. దేవుని ప్రమాణమునుబట్టి మనము ఈ విషయంలో రెట్టింపు నిశ్చతయగలవారమై యుండవచ్చు.

ఈ వచనంలో హెబ్రీ పత్రిక యొక్క ప్రధానాంశములోని ఒక భాగమును మనము గమనించవచ్చు: **యేసు మరి శ్రేష్ఠమైన నిబంధనకు పూటకాపయ్యాడు.** "పూటకాపు" లేక "పూచీదారు" (*enguos*) అనే మాట క్రొత్త నిబంధనలో మరెచ్చటను లేదు. ఈ పదము ప్రాచీన చట్టపరమైన దస్తావేజుల్లో ఒక ప్రతిజ్ఞగా లేక ప్రస్తావనగా లేక జామీనుగా లేదా జామీను సొమ్ము చెల్లించినవాని విషయంలో ప్రయోగింపబడింది. కుమార్తె వివాహం సందర్భంలో ఒప్పుకొనబడిన కట్నకానుకలకు అదొక పూచీకత్తుగా కూడ ఇవ్వబడింది.[36] శాస్త్రీయమైన గ్రీకు సాహిత్యంలో అనే పదం న్యాయపరమైన నిబద్ధత నెరవేర్చబడునంటూ జామీనుగా నిలిచిన వాని విషయంలో ప్రయోగింపబడింది.

యేసు మరణము మరియు పునఃరుత్థానము ద్వారా, సంపూర్ణ పాపక్షమాపణ మరియు నిత్య రక్షణ గూర్చి ఆయన అభయము నొసగాడు. మన రక్షణ క్రీస్తులోను మరియు క్రీస్తు ద్వారాను నిశ్చయము చేయబడింది; మన పూటకాపు ఆయనే. మనము విమోచింపబడితిమని మనము తెలిసికొనవచ్చు ఎందుకనగా మన విమోచన క్రయధనమును క్రీస్తు చెల్లించాడు. ఈ విషయంలో మన విశ్వాసమునుబట్టి మనకు ధైర్యము కలుగుతుంది. ఏది ఏమైనా, తొలి పూచీకత్తు దేవుని ప్రమాణము ద్వారా సమకూర్చబడింది (వచనములు 20–22). క్రైస్తవులకు క్రీస్తునందు పూచీకత్తు కలదనే ఘోషణ, హెబ్రీ ప్రజలు ఇంత కంటె అల్పమైన దాని వైపునకు – ధర్మశాస్త్రము వైపునకు – మళ్లుదురేమో అని రచయిత అనుభవించుచుండిన ఆందోళనను బహుశా ప్రతిబింబించుచుండవచ్చు, ఏలయనగా ధర్మశాస్త్రము అల్పమైన అభయమునిచ్చుచుండెను మరియు రక్షణ సంపాదించు విషయంలో అది నిరర్థకమైనదై యుండింది.

క్రీస్తు "మరి శ్రేష్ఠమైన నిబంధనకు పూటకాపయ్యాడు." "నిబంధన" (*diathēkē*) అనే

పదం ఈ పత్రికలో ఇచ్చట మొట్టమొదటిసారి వాడబడింది, కాని దీని తరువాత నున్న చర్చలో అది ప్రధాన పాత్రను పోషిస్తుంది. (9:16, 17నకు సంబంధించిన "నిబంధన" అనే పదముపై గల అధ్యయనమును చూడుము.) హెబ్రీ పత్రిక "నిబంధన పత్రిక" అని పిలువబడుచున్నది. ఈ గ్రంథ పాఠము "తరువాతి రెండు అధ్యాయాల్లో చెప్పబడబోతున్న విషయమై ఒక సూచన నిచ్చుచున్నది, అంతకు మించి ఏమియు చెప్పడంలేదు."[37] ఇది నిజముగా "మరి శ్రేష్ఠమైనదై" యున్నది – హెబ్రీ పత్రికలోని ఒక ప్రధాన ఆలోచన, క్రొత్త నిబంధనలో కనబడుచున్నట్టుగా ఈ పదము ప్రయోగింపబడిన పదహారు పర్యాయములలో పదమూడు పర్యాయములు దీనిని ప్రయోగిస్తుంది. "మరి శ్రేష్ఠమైన నిబంధన" మరియు 8:8లో గల "క్రొత్త నిబంధన" ఒకటే.

## పరిపూర్ణమైన మరియు శాశ్వతమైన క్రీస్తు యాజకత్వమునకు సంబంధించిన పని (7:23–28)

**[23]మరియు ఆ యాజకులు మరణము పొందుటచేత ఎల్లప్పుడును ఉండ సాధ్యము కానందున, అనేకులైరి గాని [24]ఈయన నిరంతరము ఉన్నవాడు గనుక మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను. [25]ఈయన తనద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపనముచేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడైయున్నాడు.**

**[26]పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశ మండలముకంటే మిక్కిలి హెచ్చయినవాడునైన యిట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు. [27–28]ధర్మశాస్త్రము బలహీనతగల మనుష్యులను యాజకులనుగా నియమించును గాని ధర్మశాస్త్రమునకు తరువాత వచ్చిన ప్రమాణపూర్వకమైన వాక్యము నిరంతరమును సంపూర్ణసిద్ధిపొందిన కుమారుని నియమించెను గనుక, ఈయన ఆ ప్రధానయాజకులవలె మొదట తన సొంత పాపముల కొరకు తరువాత ప్రజల పాపములకొరకును దినదినము బలులను అర్పింపవలసిన అవసరము గలవాడు కాడు; తన్ను తాను అర్పించు కొన్నప్పుడు ఒక్కసారే యీ పనిచేసి ముగించెను.**

7:20–28లోని గొప్ప యాజకత్వమునకు సంబంధించిన వాక్యభాగములో, క్రీస్తును గూర్చిన మూడు ఉత్తరువులు ఇవ్వబడినవి. ఆయన "మరి శ్రేష్ఠమైన నిబంధన విషయంలో పూటకాపరయ్యాడని" మనము ఇదివరకే తెలుసుకున్నాము (వచనములు 20–22). ఆయన మన నిత్య యాజకుడు మరియు సార్థకమైన బల్యర్పణయై యున్నాడనే విషయాన్ని కూడ మనము చూస్తున్నాము (వచనములు 26–28). క్రీస్తు చేపట్టిన యాజకత్వ పని మరియు బలియాగములో ఆయన యొక్క "శాశ్వతమైన సాధింపు, అపరిమితమైన శక్తి, ప్రస్తుత పరిచర్య, పాపరహిత స్వభావం మరియు సంపూర్ణమైన అర్పణ" ఇమిడియున్నవని గ్రహించాడు.[38]

**వచనములు 23, 24.** హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో, యెరూషలేము దేవాలయము క్రీ.శ. 70లో పతనము కాకమునుపు, యాజకులు దేవాలయములో పరిచారము చేయుచుండిరి, అప్పుడు దేవాలయము నాశనము చేయబడింది మరియు వారి

బల్యర్పణల విధానం అంతమయ్యింది. రచయిత ప్రాథమికంగా గతంలోని ఆదర్శవంతమైన కాలము గూర్చి, అహరోను వంశమునకు చెందినవారు సరైన ప్రధాన యాజకులుగా పరిచారము చేయుచుండిన సమయం గూర్చి, మాటలాడుచుండవచ్చు. హెబ్రీ పత్రికలో దేవాలయము గూర్చి నిర్దిష్టముగా పేర్కొనబడకపోవుటకు ఇదొక హేతువై యుండవచ్చు.

వారి **మరణమునుబట్టి** లేదా వారి హోదాలో పరిమితమైనదై యుండిన సమయమునుబట్టి ధర్మశాస్త్రము ప్రకారం **అసంఖ్యాకమైన** లేక అనేకులైన ప్రధాన యాజకులు పరిచారము చేసారు, అయితే మనకు సంఘములో అన్ని కాలములకు సరిపడువాడు ఒక్కడే ప్రధాన యాజకుడున్నాడు. జోసీఫస్ ప్రకారం, యెరూషలేము దేవాలయము పతనము కాకమునుపు 83 మంది ప్రధాన యాజకులుండిరి.[39] అనేక మంది ఇతర యాజకులు పరిచారము చేసారు, వారి సంఖ్య, ఏ ఒక్క సమయంలోనైనా, మొత్తం 1500 అయియుండింది.[40] ప్రతి ఒక్క యాజకుని గూర్చిన నివేదిక "తరువాత అతడు మరణించెను" అనే మాటలతో ముగియుచున్నది. మోషే, అహరోను మరియు అతని కుమారుడైన ఎలియాజరును హోరు పర్వతము మీదికి తీసికొని వెళ్లి, అహరోను ధరించి యుండిన యాజకత్వ వస్త్రములను తీసివేసి, వాటిని అతని కుమారునికిచ్చాడు. అప్పుడు అహరోను ఆ పర్వతముపై మృతిచెందెను. ఇదివరకటి ప్రధాన యాజకులు గడిచిపోయారు మరియు వారి యాజకత్వము గతించిపోయింది, ఇలా ఎంతో కాలము గడిచిపోయింది. ఈయన **నిరంతరము ఉన్నవాడు** అనే మాటల్లో క్రీస్తు యొక్క అతీతమైన ప్రధాన యాజకత్వము యొక్క నిలిచియుండు స్వభావము కనబడుతుంది (వచనము 24ఎ); యాజకుడుగా ఆయన పదవీ కాలము ఎన్నటికిని ముగియదు. కీర్తనలు 110:4లోని ప్రవచనము హెబ్రీయులకు 7:20–22లో పునఃరావృతమవుతుంది: "నీవు నిరంతరము యాజకుడవై యున్నావు." యూదు యాజకులలో ఏ ఒక్కరైనను నిరంతరము యాజకుడై యుండలేదు - కాని క్రీస్తు ఉండినాడు ఎందుకనగా ఆయన యిక మీదట ఎన్నటికిని మరణించకుండునట్లు, మృతులలో నుంచి తిరిగి లేపబడినాడు.

ఈ రెండు యాజకత్వముల నడుమ గల భేదములను 15–16 వచనములు కొట్టవచ్చినట్టుగా చూపించుచున్నవి, ఒకటి ఇహలోక సంబంధమైనది, లేక "శరీరసంబంధమైనది," మరియు రెండవది "నాశనములేని జీవమునకన్న శక్తిగలదై" యున్నది. 23వ వచనం మరొక తారతమ్యముపై దాని దృష్టిని కేంద్రీకరించుచున్నది: అనేకులు, వారికి ఎదురెదురుగా ఒక్కడు. సువార్త ఒకసారి స్థిరపరచబడిన పిమ్మట అద్భుత కార్యముల యుగము సమాప్తమైనప్పటికిని, రోగులను స్వస్థపరచుటలోను అద్భుత కార్యములను చేయుటలోను క్రీస్తు ప్రయోగించిన అధికారమును ఆయన యింకను కలిగియున్నాడు (2:1–4 చూడుము). క్రీస్తు తన ఇహలోక పరిచర్య కాలములో చేసిన అద్భుత కార్యముల గూర్చి వినుట వలన ఆది క్రైస్తవుల విశ్వాసము బలపరచబడవలసి యుండగా, అది చాలకపోయి యుండవచ్చు. "ఆ కాలము నుంచి క్రీస్తు మన కొరకు ఏం చేసాడు?" అంటూ బహుశా వారు అబ్బురపడి యుండవచ్చు. ప్రస్తుతము ఆయన చేయుచున్న విమోచనా కార్యము (వచనము 25) గతంలో ఆయన చేసినప్పుడు కంటికి కనబడిన అద్భుత కార్యములంతటి విలువగలదై యున్నదనే విషయాన్ని వారు అర్థంచేసుకొనవలసిన అవసరముండింది.

క్రీస్తు **మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను** (వచనము 24). "మార్పులేని" అని అర్థమిచ్చునట్టు అనువదింపబడిన పదము *aparabatos*, "బదలాయింపు చేయబడజాలని" అని అర్థమిస్తూ, యాజకత్వము ఎన్నటికిని మరొకరికి మార్చబడజాలనిదై యున్నదని సూచించుచున్నది.[41] క్రీస్తు కలిగియుండిన స్థానము సహితము వ్యవస్థాపకునికి లేదా ఏదో ఒక శాఖకు సంబంధించిన "ప్రవక్తకు" యివ్వబడవచ్చునని ఊహించుకొనుట సహితం ఈ ప్రకటన దృష్ట్యా ఊహింపజాలనిదికానిదై యున్నది.

**వచనము 25.** యెరూషలేములోని చివరి యాజకుడు జెలోతీయుల చేత ఆ స్థానములో ఒక హాస్యముగా ఉంచబడినాడు. అతడు అనర్హుడై యుండెను మరియు ప్రధాన యాజకత్వమనగా నేమిటో అంతంత మాత్రమే తెలిసినవాడై యుండెను.[42] అట్టి ప్రధాన యాజకుని సందర్భరాహిత్యము సంపూర్ణముగా రక్షించుటకు క్రీస్తునకు గల సామర్థ్యమునకు తీవ్రమైన తారతమ్యముతో కూడినదై యున్నది. ఆయన మరణము ఆయన యొక్క ప్రధాన యాజకత్వము ఆయనకు చెందకుండా చేయలేకపోయింది, ఏలయనగా ఆయన మరణించిన స్వల్ప వ్యవధిలోనే నిరంతరము జీవించుటకుగాను మృతులలో నుంచి తిరిగి లేపబడినాడు. "మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదు" (రోమీయులకు 6:9). ప్రధాన యాజకత్వమును శాశ్వతముగా యేసుక్రీస్తే చేపట్టి యున్నాడు, గనుక ఎవరును ఆయనను అధిగమించజాలరు.

ఆయన మన ప్రధాన యాజకుడుగా నిరంతరము జీవించుచున్నాడు, గనుక రక్షించడానికి క్రీస్తు సమర్థుడై యున్నాడు. ఆయన శక్తిని ప్రదర్శిస్తూ గతంలో చేసిన ఘనకార్యములు ఇప్పుడు మన కంటికి కనబడుట లేదు, కాని ఆయన ఈ రోజుల్లో చేయుచున్న పనులు కాలములో గాని లేదా నిత్యత్వములో గాని పరిమితముకాని/లేని ఆయన శక్తిని ప్రదర్శించు ఒక ప్రదర్శనయై యున్నవి. రక్షించుటకు **శక్తిగల**, సమర్థుడైన రక్షకుడు మనకు అవసరమై యున్నాడు. నిత్య మరణము నుంచి మనలను రక్షించడానికి అవసరమగు శక్తిని క్రీస్తు కలిగియున్నాడు. కలువరి గిరిపై ఆయన చేసిన బలియాగము ద్వారా, పాపము విషయంలో చెల్లింపబడవలసిన జరిమానా నుంచి ఆయనకు విధేయులైనవారిని ఆయన రక్షిస్తాడు (5:8–10).

"రక్షించుటకు" అనే పదం వ్యాకరణ రీత్యా వర్తమాన కాలములో ఉన్నది; అనగా, ఆయన రక్షించుచునే యున్నాడని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. అదే విధంగా, మనకు కలుగు ఏ శోధన నుంచైనా మనము తప్పించుకొను (లేక "రక్షించుకొను") మార్గమును ఆయన కలుగజేయగలడనే విషయాన్ని 1 కొరింథీయులకు 10:13లో పౌలు ప్రకటించి యున్నాడు. ఆయన ఈ పని దేవదూతల ద్వారా చేయవచ్చు (1:14), కాని వారి ద్వారా క్రీస్తు పనిచేయుచున్నాడు. నిరంతరము జీవించుటకు జీవము కలిగియుండు ఆయన జీవితము మరియు ఆయన యొక్క ప్రధాన యాజకత్వమునకుగల స్వభావమునుబట్టి ఆయన యెడల విశ్వసనీయముగా నిలిచియుండువారిని పాపము యొక్క పిడికిలి నుంచి రక్షించు పనిలో ఆయన కొనసాగుతున్నాడు. క్రైస్తవులు "రక్షింపబడుట" యింకను ఆవశ్యకమై యున్నది.[43] ఇంతకు మునుపు ఊహింపబడజాలనిదై యుండిన విధంగా క్రీస్తు మనలను తన తండ్రి యెదుట నిలువబెట్టగలడు: "తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును ..." ఆయన శక్తిగలవాడై

యున్నాడు (యూదా 24-25). ఆయన మన కొరకు చేయుచున్న విజ్ఞాపనము మనకొక ఎడతెరిపిలేని సహాయక మూలాధారమై యున్నది.

మనము రక్షింపబడిన విస్తృతమును వర్ణించడానికి NASB అనువాదకులు (*pantelēs*) 'నిరంతరము" అనే పదమును ఎంపిక చేసుకున్నారు, కాని NKJV మరియు ASVలో "పరమమైనంత మేరకు" అనే అర్థమిచ్చు పదమున్నది. ఆయన చేపట్టు ఏ పనినైనను యేసు క్రీస్తు సగంలో వదిలిపెట్టడు, కాని మనకు ఆయన శక్తి అవసరమై యున్నంత మేరకు ఆయన మనకు సహాయం చేస్తూనే ఉంటాడు. ఈ హేతువునుబట్టియే ఆయన మన కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. ఆయన చేయుచున్న విజ్ఞాపన పని పౌలు చేత నొక్కివక్కాణింపబడింది (రోమీయులకు 8:33, 34). మనకు ఈ ప్రధాన యాజకుడు అవసరమై యున్నాడు ఎందుకనగా, ఆయన చెప్పినట్టు, "నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6). క్రీస్తు మన పక్షమున విజ్ఞాపనము చేయువాడై యున్నాడని స్వాధికారంతో చెప్పుకొనుట లేఖనములలో గల గొప్ప వాజ్ఞ్మాలములలో కలదు.

రోమీయులకు 8:33, 34లోని మాటలు, "యేసు యొక్క మరణము, పునఃరుత్థానము, ఆయన సింహాసనాసీనుడగుట, మరియు విజ్ఞాపనము చేయుచున్నవాడుగా ఆయన చేసే పని గూర్చి సాక్ష్యమిచ్చిన విశ్వాస విషయమైన ఆది క్రైస్తవ ఒప్పుకోలు యొక్క ప్రతిధ్వని జాడను వెలికి తీయుచున్నవని" అనుకున్నాడు.[44] నిశ్చయంగా, మన అవసరతల గూర్చి ఎంతో పట్టింపుగా పట్టించుకొను భాగస్వామి పరలోకంలో మనకున్నాడని క్రైస్తవులు అతిశయించవచ్చు. ఈ పని గూర్చి యెషయా 53:12లో ముందుగానే ప్రవచన రీత్యా పలుకబడింది. క్రీస్తునందు దేవుని యొద్దకు సమీపించువారి కోసం గొప్ప దీవెనలు ఆశ్యర్యజనకంగా దాచబడి యున్నవి. లేవీయ క్రమము చొప్పున యాజకులై యుండివారు వారి పనుల ద్వారా ఇది సాధ్యమవుతుందని వారు ఊహించియుండరు. అలసట చెందియున్న వారికి విశ్రాంతి అందుబాటులో ఉన్నది (మత్తయి 11:28-30), మరియు తండ్రియైన దేవుని సమీపింపగల మార్గమున్నదను ధైర్యమున్నది (యోహాను 14:6). మరొక మార్గము సమకూర్చబడలేదు.

**విజ్ఞాపనము** అని అనువదింపబడిన పదము *entugchanō*, ఈ పత్రికలో మరెచ్చటను అగుపించదు; కాని పరిశుద్ధాత్మ మరియు క్రీస్తు చేయు విజ్ఞాపనముల విషయంలో ఈ పదము పౌలు చేత ప్రయోగింపబడింది (రోమీయులకు 8:26, 34). యోహాను 17:6-26లో మనము చూచుచున్నట్టుగా యేసు అపొస్తలుల విషయంలో చేసిన పని మన కొరకు నిరంతరము చేయుచునే యుండును. ఉచ్చరింప శక్యముకాని మన మూలుగులను మానవులతో కూడిన దైవిక సందేశములుగా మార్చి, తద్వారా దేవుని ప్రత్యుత్తరము గూర్చిన అభయమును మనకిచ్చుటకు పరిశుద్ధాత్మ చేయు పనికి ఈ పని కొంత మేరకు భిన్నమైనదై యున్నది. ఈ కార్యము వారి పాపముల విషయమైన జరిమాన "వాయిదావేయబడవలెనని" ఆరాధించుటకు వచ్చుచుండినవారి పక్షమున బల్యర్పణలు గావిస్తూ తన సొంత విజ్ఞాపనమును వారి బల్యర్పణలకు కలుపుట ద్వారా పాత నిబంధన ప్రకారమైన ప్రధాన యాజకుడు చేసిన పనికి సమానాంతరమై యుండవచ్చు.[45]

క్రీస్తు చేయు విజ్ఞాపన కార్యమును పౌలు మరియు హెబ్రీ పత్రిక రచయిత

కీర్తనలు 110తో ముడిపెట్టుచున్నారు. యెషయా 53:12 కూడ ఈ భావమునకు ఒక ఆధారమైయున్నట్టు అగుపిస్తుంది, క్రీస్తును అతిక్రమకారుల గూర్చి విజ్ఞాపనము చేయువానిగా గుర్తిస్తుంది.

**వచనములు 26-28.** పరిస్థితులకు అవసరమై యుండిన విధంగా మనకొక **ప్రధాన యాజకుడు**, బొత్తిగా ఏ పాపమును లేనివాడు, ఇవ్వబడటమనేది సముచితమైన కార్యమై యుండింది. ఆయన **పరిశుద్ధుడై** (*hosios*), యుండవలసి యుండింది, అనగా, "మిక్కిలి శ్రద్ధగల, ధర్మపరాయణుడు, దేవుని సంతోషపెట్టువాడై" యుండవలెనని అర్థం.[46] ఈ పదము "ఎల్లప్పుడు దేవుని యెడల వాడు చేయు కార్యములను విశ్వసనీయముగా మరియు అత్యంత జాగ్రత్తగా చేయు వానిని వర్ణిస్తుంది."[47] పాత నిబంధన ప్రకారమైన యాజకుడు పరిశుద్ధుడై యుండవలసి యుండింది ఎందుకనగా ఇటువంటి వారు మాత్రమే దేవాలయము లోపలకు ప్రవేసించనర్హులై యుండిరి. అతడు హృదయశుద్ధిగలవాడై యుండవలెను మరియు కేవలము ప్రార్థనా ప్రకరణమును జరిపించువాడై యుండకూడదు. యేసు పాపపు డాగు లేనివాడై యుండెను, గనుక మనము కూడ అట్టివారమై యుండవలెను. "పరిశుద్ధుడైనవాడు" అని యేసును గుర్తిస్తూ పేతురు మరియు పౌలు కీర్తనలు 16:10ని ప్రస్తావిస్తున్నారు (అపొస్తలుల కార్యములు 2:27; 13:35). మనము కోరుచుండు సమస్త యోగ్యతలకు ఆయన మాత్రమే చాలినవాడై యున్నాడు. క్రైస్తవులు పరిశుద్ధులై యుండవలెను, అయితే మనలను "పరిశుద్ధపరచు" క్రీస్తు (హెబ్రీయులకు 2:11) ద్వారా మాత్రమే దీనిని సాధించగలము.

మన ప్రభువు మానవులతో **వ్యవహరించు** సకల విషయములలో **నిర్దోషి** (*akakos*), లేక నిరపాయకరమైనవాడై యున్నాడు. యేసు దుర్బుద్ధిలేని లేక ద్వేషములేని జీవితమును ప్రదర్శించాడు; ఆయన అందరి యెడలను దయ మరియు ఉదారతగలవాడై యుండెను. ఆయన మంచివై యుండిన పనులను మాత్రమే చేసాడు. రూకలు మార్చుచుండినవారిని దేవాలయములో నుంచి వెళ్లగొట్టినప్పుడు, ఆయన దానిని "పవిత్రము" చేయుచుండెను, ఇది నిశ్చయంగా మంచి పనై యుండింది. ఆయన చేపట్టిన చర్య వారి దొంగతనమును బలముగా బయటపెట్టుచుండింది (యోహాను 2:14, 15). ఇట్టి చర్య కొందరిలో పశ్చాత్తాపము కలిగించియుండవచ్చు.

**నిష్కల్మషుడు** అనే పదము (*amiantos*) యేసులో ఎటువంటి **నైతిక అపవిత్రతమైనను** లేకుండినదని సూచిస్తుంది. ఇదే పదము శారీరక అపవిత్రత విషయంలో కూడ ప్రయోగింపబడవచ్చు; యాజకులు బాహ్యముగా ఎటువంటి కల్మషమైనను లేనివారై యుండవలసి యుండింది. నైతికముగా పవిత్రులమై యుండుట ఎంత ఎక్కువ ముఖ్యమైన విషయమై యున్నదికదా! నిష్కల్మషుడై యుండెననగా లేవీయ క్రమము చొప్పున యాజకులై యుండినవారివలె, ఆయన శిష్టాచార సంబంధమైన కళంకమునకు మాత్రమే దూరముగా ఉండెనని అర్థం కాదు, కాని ఆయన సమగ్రముగా నైతిక **కళంకము** కూడ లేనివాడై యుండుట తగినదై యుండినది. మన జీవితములు పాపుల జీవితములకు విలక్షణమైనవై యుండవలెను; కొన్ని పర్యాయములు మనము ప్రాంతీయముగాను మరియు నైతికముగాను వేరుపరచబడినవారమై యుండవలసి యుంటుంది (2 కొరింథీయులకు 6:14-7:1).

యేసు **పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నాడు**, అదే సమయంలో ఆయన తన

"సహోదరులతో" తనను తాను గుర్తించుకొనుచుండెను (2:11–18). ఆయన మనకు ఎంతో సమీపముగా ఉన్నాడు, అట్లయినను చెడిన లోకమునకు ఎంతో దూరముగా ఉన్నాడు. ఆయన ఈ లోకంలో సకల విధములైన మనుష్యులతో స్వేచ్ఛగా కలిసిమెలసి యుండినాడు, అట్లయినను ఆయన "అంధకారము" అని చిత్రీకరింపబడిన జీవిత విధానమునకు "ప్రత్యేకముగా" ఉండినాడు.[48]

ఆయన వలె గాక, మనము కొన్ని పర్యాయములు అంధకారమునకు ఎరయగుచుందుము. మనము పాపము చేసినప్పుడు, దేవుని యెదుట మన పాపములను ఒప్పుకొనుచు మన ప్రభువు కనికరము ద్వారా ప్రాప్తించు ఆయన క్షమాపణ కొరకు వేడుకొనవలెను. ఈ విధంగా, మనము "వెలుగులో నడుచుకొనుచుండగలము" (1 యోహాను 1:7–10), యేసు రక్తం చేత నిరంతరము పవిత్రులముగా చేయబడుచుందుము.

**ప్రధాన యాజకులు తమ సొంత పాపముల కొరకు మొదట బలులను అర్పింపవలసిన అవసరముండినదనే** విషయాన్ని వచనములు 27–28 చేర్చుచున్నవి, అయితే యేసు విషయంలో ఇది నిజము కాదు. ప్రాయశ్చిత్త దినాన, ప్రధాన యాజకుడు ఈ క్రింది విధంగా ప్రార్థిస్తాడు,

> ఓ దేవా, నేను దోషము చేసియున్నాను, అతిక్రమించియున్నాను, మరియు నేనును నా ఇంటివారును నీ యెదుట పాపము చేసియున్నాము. ఓ దేవా, నేను చేసిన దోషములను మరియు అతిక్రమములను మరియు నీ యెదుట నేనును నా ఇంటివారును చేసిన అతిక్రమములను మరియు పాపములను నీ దాసుడైన మోషే ధర్మశాస్త్రములో వ్రాయబడిన ప్రకారము క్షమించుము ...[49]

యేసు ఇటువంటి విషయం ఎన్నడును చేయలేదు, ఏలయనగా ఆయన పాపములేనివాడై యుండెను.

క్రీస్తు నిజముగా మన "నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లయై" యున్నాడు (1 పేతురు 1:19). ఆయన ద్వారా మనకు లభించు విమోచన ఎంతో గంభీరమైనది మరియు ఆశ్చర్యకరమైనదై యున్నది. గనుక మనము కూడ, పాపమనే డాగు లేనివారమవుదుము. ఆయన పాపములేనివాడై యుండినందు వలన (4:15), ఆయన "పాపులలో చేరక ప్రత్యేకముగా ఉండెను" (వచనము 26). కాబట్టి ఆయన సకల మానవులకు అతీతమైనవాడై యున్నాడు మరియు ఆకాశమండలము కంటె మిక్కిలి హెచ్చింపబడి యున్నాడు (వచనము 26). ఆయన పరలోకంలో నివసించువారి కంటె, అనగా దేవదూతల కంటెను, మహోన్నతమైనవాడై యున్నాడు. ఇది సహజంగానే సత్యమై యున్నది ఎందుకనగా సమస్తము ఆయన పాదముల క్రింద ఉంచబడి యున్నది (ఎఫెసీయులకు 1:22, 23). ఆయన హెచ్చింపబడుటలో, ఆయన పునఃరుత్థానము, ఆరోహణము, మరియు మహిమపరచబడుట కలిసియున్నవి. "పైనున్న పరిశుద్ధ స్థలములో నిరంతరము జీవించియుండు మన ప్రధాన యాజకుని గూర్చిన సర్వోచ్ఛమైన సంపూర్ణతను ఇది సోదాహరణంగా చిత్రీకరించుచున్నది."[50] ఆయన పరలోకంలో దేవునితో కూడ పరిపాలిస్తున్నాడు కాబట్టి "ఆకాశమండలముల" కంటె ఉన్నతమైనవాడై యున్నాడని స్పష్టమవుతుంది. ఆయన స్థానము ప్రస్తుతము మన అవగాహనకు అందనంత ఎత్తైనదై

యున్నది; అనగా, మనకు ఈ విషయము మనము చూచుట ద్వారా లేదా ఈ జీవితంలో భౌతికంగా అనుభవించుట ద్వారా "ఇంద్రియ గోచరము" కాదు గాని విశ్వాసము చేతనే అవగాహన చేసుకొనుచుందుము.

ప్రధాన యాజకుడు ప్రాయశ్చిత్తార్థమైన దినాన మాత్రమే పరిచారము చేయుచుండెనని మనము అనుకుంటుంటాము (వచనములు 27-28), కాని ప్రధాన యాజకుడు "దేశ ప్రజలందరి పక్షాన ప్రతి దినము ప్రార్థనలు చేయుచు బలులు అర్పించుచుండెనని" Philo చెప్పుచున్నాడు.[51] "ప్రధాన యాజకుడు అర్పించుచుండిన వార్షిక బలులను మరియు యాజకులు అర్పించుచుండిన అనుదిన బలుల వలన ఈ పత్రిక రచయిత సామాన్యంగా మిళితం చేసాడని" ఈ వచనము గూర్చి Thomas Hewitt యుక్తముగా పలికాడు.[52] యేసు చేసిన పరిచర్య మన బల్యర్పణల వలె పునఃరావృతము చేయబడవలసిన అవసరత లేనిదై యుండింది; అది **ఒక్కసారే** (*ephapax*; 9:12; 10:10) మరియు "ఒక్కసారే" (*hapax*; 9:28) సంపూర్తి చేయబడినదని చెప్పబడుతుంది. ఇవి హెబ్రీ పత్రికలోని కీలకమైన పదములై యున్నవి. క్రీస్తు ఎడతెరిపి లేకుండా చేయు బల్యర్పణ గూర్చిన అభిప్రాయము క్రొత్త నిబంధనను మొత్తానికే ఉల్లంఘించుచున్నట్టు మరియు దానికి తారతమ్యముగా ఉన్నట్టు అగుపిస్తుంది. పాత నిబంధన ప్రకారమైన యాజకుడు పదే పదే బలులు అర్పించుచుండెను, తన సొంత పాపముల కొరకు సహితం ఈ పని చేయుచుండెను (లేవీయకాండము 16:6, 11); కాని క్రీస్తు అర్పణ "ఒక్కసారే" అర్పింపబడింది. పరుల కొరకు ఎవరో ఒకరు ప్రాణం పెట్టుట గూర్చిన అభిప్రాయము యూదుల చేత అదివరకే అంగీకరింపబడింది ఎందువలన అనగా "మక్కాబీయుల దినాల్లో హతసాక్షులైనవారు వారి తోటి ఇశ్రాయేలీయుల పక్షంగా వారు ప్రాయశ్చిత్తముగా అంగీకరింపబడుదురనే ధైర్యంతో వారి ప్రాణాలు వదులుకున్నారు ..."[53] **యేసు తన్నుతాను అర్పించుకొనెను**, ఇది ఆయనకును లేవీ వంశము నుంచి వచ్చిన సాధారణ యాజకులకును మధ్యగల మరొక కీలకమైన తేడాయై యున్నది. ఈ తారతమ్యము మొట్టమొదటిసారి ఈ పత్రికలో 7:27లో లేవదీయబడింది కాని అటుతరువాత సవిస్తరంగా వివరింపబడింది.

**వచనములు 27-28.** పాత నిబంధన ప్రకారమైన **యాజకులు** దుర్బలులై యుండిరి, లేదా బలహీనులై యుండిరి (5:2). క్రీస్తునందు మనము ఆదర్శవంతమైన యాజకత్వమును చూడగలము. 28వ వచనం దీనికి ముందున్న రెండు వచనముల సారాంశమై యున్నది. పాత నిబంధన ప్రకారమైన యాజకులు **బలహీనులు**, పాపిష్ఠులు, మరియు చచ్చినవారై యుండిరి. కొందరు వ్యర్థులై యుండిరి, కొందరు గర్విష్ఠులై యుండిరి. క్రీస్తులో ఇటువంటి గుణలక్షణములేవియును లేవు; మానవుల సంబంధమైన సకల బలహీనతలను మరియు ఆయన ఈ లోకంలో జీవించియున్నప్పుడు ఆయనపై రుద్దబడిన మన వంటి స్వభావమును ఆయన జయించాడు. "బలహీనత" అనే పదం బలహీనతనుబట్టి చేసిన పాపమునకును బుద్ధిపూర్వకంగా చేసిన పాపమునకును మధ్యగల తేడాను సూచింపవచ్చు. "బుద్ధిపూర్వకంగా పాపము చేసిన ప్రధాన యాజకుడు యాజకత్వ పదవిలో నిలిచియుండలేకపోయాడు."[54]

ముఖ్యమైన రెండు ప్రవచనములు, కీర్తనలు 2:7 మరియు 110:4 గూర్చిన ఆలోచనలు ఇచ్చుట మిళితమై యున్నవి, ఏలయనగా క్రీస్తే **సంపూర్ణసిద్ధి** నొందినవాడై యున్నాడు. మోషే ధర్మశాస్త్రము ఇయ్యబడిన చాలా కాలం తరువాత వ్రాయబడి, కీర్తనలు

110:4, "'మెల్కీసెదెకు క్రమము చొప్పున నీవు నిరంతరము యాజకుడవై యుందువని' యెహోవా ప్రమాణము చేసియున్నాడు, ఆయన మాట తప్పనివాడు." పాత పద్ధతి స్థానంలో క్రొత్త విధానం చోటుచేసుకుంటుందనే విషయాన్ని ఈ ఘోషణ ఉద్ఘాటించుచున్నది. ధర్మశాస్త్రము మరియు యాజకత్వము వేరుచేయబడజాలనివై యుండినవి మరియు కలిసి గతించిపోయినవనే విషయం మరొక పర్యాయం సామాన్యంగా తెలియుచున్నది. **ప్రమాణపూర్వకమైన వాక్యము ధర్మశాస్త్రమునకు తరువాత వచ్చింది** మరియు ఆ ధర్మశాస్త్రములోని ఏ భాగమైనను నిజమైన అవగాహన చొప్పున అయియుండలేదు. ఈ విధంగా కీర్తనలు 110:4లో పేర్కొనబడిన దేవుని ప్రమాణపూర్వకమైన వాక్యము క్రీస్తునందలి నూతన నిబంధన కొరకు మార్గమును సిద్ధం చేయడంలో సహాయకరమయ్యింది. "మోషే ధర్మశాస్త్రము చొప్పున నెలకొల్పబడిన యాజకత్వము సమకూర్చవలెనని అది ముందుగానే సూచించిన దానిని సమకూర్చలేకపోయిన దాని అశక్తతను ఆ కాలము యొక్క వరుస క్రమమే సూచించుచున్నది."[55]

26-28 వచనములు ఇంతవరకు పత్రికలో చెప్పబడిన ముఖ్యమైన విషయాల సారాంశమును తెలుపుచున్నవి: ధర్మశాస్త్రము ప్రకారమైన యాజకత్వము స్థానములో సంపూర్ణసిద్ధి నొందిన ప్రధాన యాజకుని, దేవుని **కుమారుని**, యాజకత్వము చోటు చేసుకున్నది, దీని స్థానమును ఎన్నటికిని మరొకటి తీసికొనజాలదు. 7వ అధ్యాయంలో గల తర్కములోని కొంత భాగం ఈనాడు మనకు వింతైనదిగా అగుపించవచ్చు, కాని ఈ పత్రిక రచయిత నిరంతరము నిలిచియుండవలసిన వాడైన అహరోను యాజకత్వమునందు నమ్మకముంచిన హెబ్రీయులకు రచించుచుండెననే విషయాన్ని జ్ఞాపకముంచుకుందాము. భక్తిపరులైన హెబ్రీయులకు ఇటువంటి సందేశమును రచించడానికి ఎంతో సాహసం అవసరమయ్యింది.

## అన్వయము

### లేఖనములకు అర్థవివరణ చెప్పుట (7:1-3)

మెల్కీసెదెకు రొట్టె మరియు ద్రాక్షరసమును చేత బూని, అబ్రాహామునకు వందన వచనము పలికాడని ఆదికాండము 14:18 నివేదిస్తుంది. చివరి రాత్రి భోజనమునకు ఆరంభోత్సవము చేయుచు యేసు ఉపయోగించిన అవే అంశములను మెల్కీసెదెకు ఉపయోగించుచుండెనని చెప్పుచు, ఈ రొట్టె మరియు ద్రాక్షారసము ప్రభు భోజన సంస్కారములోని అంశములకు నమూనాలై యుండినవని ఆది కాలములోని అనేక మంది వ్యాఖ్యానకర్తలు సూచించారు. ఇది సాంప్రదాయ సిద్ధాంతంలోని అభిప్రాయముల ప్రకారమైనదై - లేఖనములలోని ప్రతి విషయమును ఒక ఉపమాలంకారముగా చేయుచుండినదై - యుండింది. దేవుని వాక్యముతో ఇలా వ్యవహరించడం న్యాయసమ్మతము కాదు. కచ్చితంగా, బైబిలులోని తరువాతి సందర్భములలోను వ్యక్తులలోను నెరవేరిన నమూనాలు మరియు దృష్టాంతములు, మరియు ఉపమాలంకారములు మరియు సంఘటనలు కొన్ని ఉన్నవి. ఏది ఏమైనా, ఇటువంటి వాటి గూర్చి లేఖనములు మనముందుంచినప్పుడు లేదా వాటి అంతర్భావమును తెలిపినప్పుడు మనము వీటిని సాదృశ్యరూపంలో లేక చిహ్నాత్మక శాస్త్ర రూపంలో మాత్రమే

చూడవలెను. నీటి మూలముగా జరిగిన నోవహు రక్షణను పేతురు బాప్తిస్మమునకు ఒక సాదృశ్యముగా ఉపయోగించాడు (1 పేతురు 3:19-21). ఇశ్రాయేలీయుల ఆది చరిత్రను పౌలు ఆయన కొరింథీలోని క్రైస్తవులకు తెలియజెప్పుచుండిన ఒక పాఠముగా ప్రయోగించాడు (1 కొరింథీయులకు 10:1-12). పాత నిబంధన ప్రకారం బల్యర్పణ గావింపబడిన ప్రతి గొఱ్ఱెపిల్ల క్రీస్తునకు, దేవుని గొఱ్ఱెపిల్లకు ఒక సాదృశ్యమై యుండినదని చెప్పుకొనవచ్చు (యోహాను 1:29 చూడుము). ఇహలోక పరిశుద్ధ స్థలము ఇప్పుడు యేసు తన ప్రధాన యాజకత్వ పనులను చేయుచున్న పరలోక పరిశుద్ధ స్థలమునకు ఒక సాదృశ్యమై యుండినదని హెబ్రీయులకు 8:2, 5 చూపించుచున్నవి.

ఏది ఏమైనా, ప్రతి మాటను, ప్రతి ఆలోచనను, మరియు ప్రతి సంఘటనను ఒకడు ఒక సాదృశ్యముగా పరిగణించినట్లయితే, వాడు త్వరలోనే లేఖనములను అరపరంలేని మాటలనుగా చేయును. "బైబిలు ఆధారంగా నీవు ఏ విషయమునైనను రుజువు చేయవచ్చునని" కొందరు చెప్పడంలో ఆశ్చర్యమే లేదు. మనము బోధించునప్పుడుగాని మరియు ఉపదేశించునప్పుడు గాని, మనము ఎన్నడును ఏదైన ఒక వచనము అది అర్థమిచ్చుటకు ఉద్దేశింపబడని ఏదో ఒక అర్థమిచ్చునట్లు చేయడానికి ప్రయత్నించుచున్నామను దోషభావముగలవారమై యుండకూడదు.

మరొక ప్రక్క, దేవుడు బయలుపరచిన ప్రతి ఒక్క మాట ప్రాముఖ్యమైనదై యున్నదనే విషయాన్ని మనము గుర్తించవలసి యున్నది. ఏ ఒక్క మాటయైనను అర్థరహితమైనది కాదు. లేఖనములను విశ్లేషించడంలో ప్రతి క్రైస్తవుడు తగు జాగ్రత్తపరుడై యుండవలెను. మాటల యొక్క కచ్చితమైన అర్థములను వాటి మూల భాషలో నుంచి నిర్ధరించుట సహాయకరముగా ఉంటుంది. సహజంగానే, అప్పుడప్పుడు గ్రంథకర్తలు తామే సమకూర్చిన విధంగా, ఉదాహరణ ఎఫ్ఫతా *ephphatha* "తెరువబడుము" (మత్తయి 27:46; మార్కు 7:34 చూడుము) అనేక పదములకు మరియు పదజాలములకు అర్థవివరణ ఆవశ్యకమై యున్నది.

**ఒక గొప్ప సమావేశం (7:1-10)**

ఐదుగురు తూర్పు దేశపు రాజులను హతమార్చి వారు సొదొమ పట్టణము మరియు మైదానములోని పట్టణములలో నుంచి దోచుకొని కొల్లగొట్టిన దానంతటిని మరల తీసికొని ఒంటెల మీద ఎక్కించుకొని అబ్రాహాము తిరిగి వచ్చాడు. సొదొమ పట్టణ రాజు అబ్రాహామునకు ఆ పట్టణంలో ప్రాముఖ్యముగా పలుకుబడిగల హోదాను కల్పించి, ఎంతో ధనమిచ్చి అతనిని సత్కరించి యుండవలసింది. అలసిపోయిన అబ్రాహాము యెరూషలేము పట్టణ సమీపంలో ఆగిపోయాడు, అచ్చట ఆయన మరియు ఆయనతో కూడ ఉండిన తన 318 మందిదాసులు, మరియు తిరిగి వచ్చుచుండిన చెరపట్టబడినవారి పట్ల అపారమైన దయను చూపించిన నీతిమంతుడైన రాజును కలుసుకున్నాడు మరియు గొప్ప తాజాదనమును పొందాడు. ఆయన ఉద్దేశించిన దాని కంటె ఎంతో ఎక్కువ మెల్కీసెదెకు చేసాడు.

నేటి రోజుల్లో ఈ అన్వయము సాధ్యమవుతుందేమో ఒకసారి యోచించండి: ప్రస్తుతము నీవు ఆర్జిస్తున్న మొత్తము కంటె యింకా ఎక్కువ మొత్తమును వేతనముగా చెల్లింపబడు మరొక ఉద్యోగము నీకు ఇవ్వబడబోతుంది. ఉద్యోగం నీదవుతుంది, అయితే ఒక షరతు అంటూ ఉద్యోగమిచ్చే యజమాని నీకు తెలియజెప్పును: "నీ క్రైస్తవ జీవితం పేరుగాంచినదై

యున్నది, గనుక నీవు ఈ వ్యాపారము జయప్రదముగాను లాభసాటిగాను సాగునట్లు నీవు నీ నియమములలో సర్దుబాటు చేసికొనవలసి యుంటుంది." నీకిదొక గొప్ప శోధన, ఈ సమయంలో నిన్ను ప్రోత్సహించువారు కావాలి. అప్పుడొక ఘనమైనవాడు మరియు యథార్థపరుడునైనవాడు నీ యొద్దకు వస్తాడు; అతని హెూదా నీవు సాధించాలని ఆశించు దాని కంటె గొప్పదై యుంటుంది. అతడు నీతిమంతుడు మరియు ముక్కుసూటిగా మాటలాడువాడు; అతడు తన వ్యక్తిగత ప్రయోజనము కోసం అబద్ధములాడడు. అతని సహచారములో ఉంటూ, అతనితో కూడ సహవసిస్తూ, అతని ఆమోదమును పొందుచుండుట శోధన యనే బురదనేల ఉన్న చోట తాజా గాలిని పీల్చుకొనుచున్నట్టుంటుంది. సరైన దానినే చేయడానికి నీవు బలపర్చబడుదువు, కాబట్టి నీకివ్వబడబోతున్న ఉద్యోగమును నీవు నిర్లక్ష్యంతో నిరాకరిస్తావు.

మనలో ఎంత మందిమి ఇలా చేయగలము? మెల్కీసెదెకు వంటి స్నేహితుడు మనకందరికీ కావలసి యున్నది. ఆయన అబ్రాహామును బలపర్చాడు మరియు అతనికి తాజాదనమును కలుగజేసాడు, యేసు మన యెడల చేసేది కూడ ఇదే (హెబ్రీయులకు 4:16).

**రెండు మహత్వపూర్ణమైన నామములు (7:1-10)**

యూదులకు వారి పేర్లలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉండింది. ఒక పేరు తరచుగా ఒకని స్వభావమును మరియు వాని గుర్తింపును వెల్లడించుచుండింది. "మెల్కీసెదెకు" అనగా, "నీతిమంతము గల రాజు" అని అర్థం, ఇది ప్రత్యేకంగా మెస్సీయకు ఒక చిహ్నంగా సరిగ్గా సరిపోతుంది. యేసు "నీతిని ప్రేమించుచున్నాడు" (1:9; కీర్తనలు 45:6), మరియు ఆయన సమాధాన కర్తయగు అధిపతియై యుండెను (యెషయా 9:6). క్రీస్తే మన సమాధానం (ఎఫెసీయులకు 2:14); సమస్త సమాధానం ఆయన నుంచే ఉద్భవిస్తుంది. మన చింతలన్నిటిని ఆయన మీద వేయుట ద్వారా మనము ఇట్టి సమాధానము కలిగియుండగలము (ఫిలిప్పీయులకు 4:4-8). ఇట్టి సమాధానమునకు ముందు మనము విశ్వాసము చేత నీతిమంతులముగా తీర్చబడుదుమని రోమా 5:1, 2 సూచించుచున్నవి.

యేసు మరియు మెల్కీసెదెకు ఒక్క పోలికలో ఉన్నారు, ఇరువురు కూడ రాజులు మరియు యాజకులై యున్నారు. పాత నిబంధన ప్రకారం దేవుని ప్రజలనేలుచుండిన రాజులు బల్యర్పణలు అర్పించుచుండువారిగా ఆరాధనలో పాల్గొనుచుండినప్పటికిని, వారు ఇట్టి క్రతువులను యాజకులుగా చేయలేకపోయారు. ఉజ్జీయా తానే తన సొంత యాజకుడై యున్నట్టు ప్రవర్తించడానికి ప్రయత్నించాడు. గనుక శిక్షింపబడ్డాడు (2 దినవృత్తాంతములు 26:16-21). ఇతడు సౌలు నుంచి నెర్చుకొనవలసి యుండింది (1 సమూయేలు 13:2-14; 15:10-35). యేసునకు మునుపు "ఏ రాజైనను యాజకుడై యుండనేరడు" అనే నియమము విషయంలో మెల్కీసెదెకు మాత్రమే గ్రంథస్థం చేయబడిన మినహాయింపై యున్నాడు. సహజంగానే, పూర్వకాల పితరుల యుగంలో వారి గూర్చి వివరంగా చెప్పబడనివారు ఇతరులు ఉండియుండవచ్చు. మెల్కీసెదెకును గొప్ప మర్యాదపూర్వకంగాను ఆశ్చర్యముతోను చూడవచ్చు. మెల్కీసెదెకు ఇహ లోకంలో ఉండిన యేసుతో కాదు, కాని నిత్యుడు మరియు పరలోకమందు ఉన్నతముగా గౌరవింపబడు దేవుని

కుమారునితో పోల్చబడుతున్నాడు. యాజకుడు/రాజు కలిగియుండు హోదా విషయంలో ఆయన నిజముగా అతని కంటె గొప్పవాడైన ఉత్తరాధికారితో పోల్చబడదగినవాడై యుండెను.

మెల్కీసెదెకు అబ్రాహామును ఆశీర్వదించాడు, అలాగే యేసు లోకమును దీవిస్తున్నాడు. మన పితరులు వారి పిల్లపిల్లలను ఆశీర్వదించునట్లు (ఆదికాండం 9:24-27; 48:15), యాజకులు ప్రజలను ఆశీర్వదించునట్లు (సంఖ్యాకాండము 6:24-26) దేవుడు వారిని అనుమతించినప్పటికిని దైవికమైన శక్తి మాత్రమే దీవిస్తుంది. ఆయన యొద్దకు తీసికొనిరాబడిన చిన్న పిల్లలను ఆశీర్వదించుటకై యేసు తన హస్తములను వారి మీద ఉంచినప్పుడు, ఆహా, అదెంత గొప్ప అద్భుతకరమైన ఆశీర్వాదమై యుంటుంది కదా (మార్కు 10:13-16)! తల్లులు తమ పిల్లలకు వారి శేష జీవితకాలమందంతటను యేసు వారిని ఎలా ఆశీర్వదించాడో గుర్తుచేయుచునే యుందురు. ఇంతటి గొప్ప ఆశీర్వాదమునకు యోగ్యమైన విధంగా జీవించుటకు వారిపై ఎంత గొప్ప బాధ్యత ఉండింది కదా! మనము కూడ యేసు చేత అపరిమితంగా ఆశీర్వదింపబడవచ్చు మరియు అట్టి ఆశీర్వాదములను నిత్యత్వమునకు ఆనందంతో వర్ధిల్లజేసికొనవచ్చు. యేసు ఇహలోకంలో చేపట్టిన చిట్టచివరు చర్యగా ఆయన తన అనుచరులను ఆశ్వీదించుట, అదొక ఆదర్శప్రాయమైన విషయమై యుండింది (లూకా 24:50). పరలోకములో నుంచి, ఆయన నేడు కూడ ఇదే పని చేయుచున్నాడు.

## యాజకుడు, వంతెన నిర్మాణకుడు

యాజకుని నియమించుటలో గల ఉద్దేశమేమిటి? *Pontifex* అనే ల్యాటిన్ పదము యాజకుడు ("priest") అని అర్థమిచ్చుచున్నది, మరియు అది అక్షరాలా "వంతెన కట్టువాడు" అని అర్థమిస్తుంది. యేసు మనకు వంతెన కట్టువాడైయుండి, ఈ లోకము నుంచి నేరుగా దేవుని సన్నిధానమునకు దానిని కలుపుతున్నాడు. ఆయన ఒక నూతనమైనది మరియు జీవముగల మార్గమును తెరిచాడు (హెబ్రీయులకు 10:20). మన తండ్రి, ఒకప్పుడు దూరముగా ఉన్నట్టు అనిపించినవాడు, ఇప్పుడు సమీపముగా ఉన్నాడు. యేసు మనకు విమోచనము కలుగజేసాడు, ఆత్మసంబంధముగా మనము దేవుని సన్నిధానములోనికే ప్రవేశించడానికి ఇది దోహదపడుతుంది. కాబట్టి మనము ఆయనను సమీపించుటకును (హెబ్రీయులకు 4:15, 16) మరియు ఆయన మరియు ఆయన కుమారునితో గల సహవాసమునందు ఆనందించుటకును (1 యోహాను 1:3) అధైర్యపడనవసరం లేదు.

## "మహోన్నతుడగు దేవుడు (7:1-3)

ప్రాచీన ప్రపంచంలో, ఆ యా ప్రదేశాల్లోని ప్రజలు అనేక దేవతలను ఆరాధింపబడుచుండిరి. ఒక నిర్దిష్ట పట్టణము లేదా ప్రాంతములోని ప్రజలను కాపడుచు వారిని దీవించుట ద్వారా స్థానిక దేవతలు వారి యోగ్యతను రుజువు చేసుకొనుచుండిరని భావింపబడింది. యాహ్వేకు మాత్రమే "మహోన్నతుడైన దేవుడు" అనే బిరుదు ఆపాదింపబడింది (ఆదికాండము 14:18; ద్వితీయోపదేశకాండము 32:8 చూడుము). ఇట్టి అభివ్యక్తము అరుదైనదై యుండినప్పటికిని, ఇట్టి అభిప్రాయము లేఖనముల నిండా

కనబడుతుంది. సమస్త సృష్టిని సృజించినది ఆయనే. యోనా, నీనెవె పట్టణమును కాపాడుటలో తోడ్పడుమని అతనికి ఆజ్ఞ ఇవ్వబడినను దేవుని నుంచి పారిపోతుండినవాడు సహితం, సమస్తమును సృష్టించినది దేవుడైన యెహోవాయే అని అన్యమతారాధికులైన నావికుల యెదుట ఒప్పుకున్నాడు (యోనా 1:9).

ఒక రాజు, అతడే శక్తిమంతుడని తనను తాను ప్రత్యేకముగా పరిగణించుకొనినవాడు, "రాజులకు రాజు" అని పిలిపించుకొనబడవలెనని కోరుచుండెను. ఇశ్రాయేలీయులు బహు బాగా ఎరిగియుండిరి గనుక వారు దేవునిని "రాజులకు రాజు" అని ప్రస్తావించుచుండిరి. ఇంత కంటె ఉన్నతమైనవారు ఏ ఒక్కరైనను లేకుండిరి, గనుక ఇశ్రాయేలీయులు వారి సుదినములలో ఈ విషయాన్ని జ్ఞాపకముంచుకున్నారు. నిజమైన మరియు ఏకైక దేవుని ఇతరులెవరును అధిగమించజాలరు.

### గొప్పతనము విశ్లేషింపబడింది (7:4)

అబ్రాహాముతో పోల్చబడినప్పుడు మెల్కీసెదెకు ఇంత గొప్పవాడై యున్నట్లయితే, విశ్వాసుల పితామహుడుగా మెల్కీసెదెకు ఎందుకు ఎంపికచేయబడలేదు? అబ్రాహాములో బలహీనతలుండినవి, కాని అతని విశ్వాసము - దేవుడు మరియు ఆయన మాట యందుండిన తిరుగులేని నమ్మకము - అతని అత్యంత ప్రముఖ్యమైన గుణగణమై యుండింది. "మహోన్నతుడగు దేవుని యాజకుడు" అనే అతని గౌరవప్రదమైన స్థాయికి హెచ్చింపబడుటకు మెల్తీసెదెకు కూడ ఇటువంటి విశ్వాసమును కలిగియుండవచ్చు.

అబ్రాహాము యొక్క నైతిక స్వభావము అతని మరొక విశిష్టమైన గుణగణమై యుండింది. ఆయన తన తరువాత తన పిల్లలకు "ఆజ్ఞాపింపగలవాడై" యుండెను (ఆదికాండము 18:19). ఇటి గుణలక్షణము యొక్క శక్తిని అనేకులు ఆశిస్తారు, అట్లయినను దానిని కలిగియున్నవారు కొద్దిమందియే అని తెలుస్తుంది. అబ్రాహాము ప్రభావము కనీసం దేవుని ప్రేమించినవారి నాలుగవ తరము వరకైన ప్రభావం కలిగియుండింది. (యోసేపు ఉదాహరణము గూర్చి యోచించండి.) మెల్కీసెదెకునకు, తన వంశావళి వ్రాయబడలేదు, సంతానము లేదు. గనుక అబ్రాహాము పంచుకొనగలిగిన గంభీరమైన ప్రభావమును మెల్కీసెదెకు పంచుకొనలేకపోయాడు.

### దశమభాగమిచ్చుట (7:4-8)

అబ్రాహాము మెల్కీసెదెకునకు దశమ భాగము ఇచ్చినందునుబట్టి అది క్రొత్త నిబంధన సంఘమునకు ఒక ఆజ్ఞయై యుండదు. ఏది ఏమైనా, విశ్వసనీయమైన క్రైస్తవుడు, జీవమును పొంది ఆ మీదట పాపము యొక్క దాస్యము నుంచి విడిపింపబడి నందునుబట్టి, దేవుని సేవార్థమై ప్రతి వారం ఎంతో కొంత సొమ్మును ప్రక్కనబెట్టును.

క్రైస్తవుడు "వర్ధిల్లిన కొలది" ఇవ్వవలసి యున్నది (1 కొరింథీయులకు 16:2). నిశ్చయంగా, ఒకడు కనీసం దశమ భాగమునైనా ఇస్తే తప్ప వాడు ధారాళముగా ఇచ్చు దాతయే యుండనేరడు. దశమ భాగము గూర్చి క్రొత్త నిబంధనలో సువార్తల అనంతరము విశేషంగా బోధింపబడనప్పటికిని, త్యాగపూరితంగా ఇచ్చిన కొందరు మెచ్చుకొనబడ్డారు (2 కొరింథీయులకు 8:1-5). ధర్మశాస్త్రములోని ఇతర విషయాలను పక్కనబెట్టకుండానే

యూదులు తమ దశమ భాగములను చెల్లించవలసి యుండినదని యేసు సెలవిచ్చాడు (మత్తయి 23:23). సహజంగానే, ఇదంతా సంఘమును స్థాపించడానికి సిలువ మరియు పరిశుద్ధాత్మ రాకడకు మునుపుండింది. అట్లయినప్పటికిని, దశమ భాగము అంగీకరింపదగు శాతమై యుండినదని మనము ఈ వాక్యభాగముల నుంచి సముచితంగా భావించవచ్చు.

మనము ఆయన యెడల చూపించాల్సిన విధేయత గూర్చిన దేవుని నియమములు ఎన్నడు మారలేదు. దశమ భాగమిచ్చుట, ఈనాడు అదొక ఆజ్ఞ కాదు, కాని దానికొక "నియమముగా" ఎంచవచ్చు. విధేయత గూర్చి పాత నిబంధనలో గల ఉదాహరణములను మనము నేడు సహితం అనుసరిస్తున్నాము (రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:1–13 చూడుము). మనము దేవుని ఆరాధించవలెనంటూ యేసు పాత నిబంధనలోని బోధలలో నుంచి ప్రస్తావించాడు (మత్తయి 4:10; ద్వితీయోపదేశకాండము 6:13 చూడుము), మరియు వాక్య భాగము యొక్క సరైన అర్థవివరణ నివ్వడానికి "మాత్రమే" అనే మాటను చేర్చాడు. సంఘములు ఆయనకు అందించుచుండిన ఆర్థిక సహాయమును సమర్థించడానికి సహాయపడు పూర్వ ప్రమాణములుగా పౌలు పాత నిబంధనలోని నియమములను ప్రయోగించాడు (1 కొరింథీయులకు 9:8–10; ద్వితీయోపదేశకాండము 25:4 చూడుము). ఏది ఏమైనా, క్రొత్త నిబంధనలో లేని పాత నిబంధనలోని ఆజ్ఞలు ప్రస్తుత దినాల్లో కూడ అన్వయింపబడుట లేఖనాధారమైన విషయమని చెప్పుచు మనము విశ్వాసులను కట్టుదిట్టము చేయజాలము.

**గొప్పవాడు మొదట వచ్చాడు (7:9, 10)**

యూదుల దృష్టిలో, అబ్రాహాము ఆయన వంశస్థుల కంటె ఎక్కువ ముఖ్యమైనవాడై యుండెను ఎందుకనగా ఆయన మొదట వచ్చాడు. లేవీ, అబ్రాహామునకు తరువాత వచ్చాడు గనుక, అతడు తన ముత్తాత కంటె తక్కువ ముఖ్యమైనవాడుగా పరిగణింపబడ్డాడు. ఈ రోజుల్లో మనము ఇలా ఆలోచించము; వాస్తవానికి, మన తరమే మనకు ముందటి తరములన్నిటి కంటె ఎక్కువ తెలివైనదని మనము ఊహించుకొనుటకు ఉన్ముఖులమై యున్నాము. ఏది ఏమైనా, సాంకేతిక శాస్త్రము మనలను నైతికంగా గాని లేదా ఆత్మసంబంధముగాగాని పురోభివృద్ధి చెందనీయదు. జీవితంలో ఉన్నతమైన నీతి మరియు జీవిత ఉద్దేశము గూర్చిన అవగాహన ప్రజలను ప్రాముఖ్యులనుగా చేయు గుణగణములై యున్నవి.

ఆధునిక లోకం గూర్చి సరైన దృష్టికోణం కలిగియుండుటకు గతమును గూర్చి మనకు ఎక్కువ గౌరవముండవలెను. యథార్థమైన విలువలకు సంబంధించినంత వరకు ఆధునిక తత్త్వశాస్త్రముల కంటె లేఖనములే వాటికి ఎక్కువ సందర్భశుద్ధిగలవై యుంటున్నవి. దేవుని శాసనములును గల బ్రహ్మాండమైన యోగ్యతను దావీదు గుర్తించాడు గనుక ఇలా చెప్పుతున్నాడు, "అవి బంగారు కంటెను, విస్తారమైన మేలిమి బంగారు కంటెను, కోరదగినవి; తేనె కంటెను జుంటి తేనె ధారల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు" (కీర్తనలు 19:10). దావీదు యీలా ప్రకటించాడు, "వేలకొలది వెండి బంగారు నాణెములకంటె నీ విచ్చిన ధర్మశాస్త్ర నాకు మేలు" (కీర్తనలు 119:72). నిజముగా ముఖ్యమైనదై యున్న ఈ అవగాహన ఉన్నట్లయితే మన ప్రపంచం ఎంతో ఉత్తమమైన స్థలమవుతుంది.

**దేవుని మౌనమును గౌరవించుట (7:12-14)**

అతి తరచుగా, "దీనిని చేయడానికి లేఖనముల చేత అధికారమియ్యబడనప్పటికిని, *చేయకూడదని* దేవుడు ఎన్నడు చెప్పలేదు గనుక ఈ పనిని మనము సంఘములో చేద్దామని" ప్రజలు అంటుంటారు లేదా ఆలోచిస్తుంటారు. ఒక వేళ ఆయన ఆమోదించని ప్రతి విషయం గూర్చి దేవుడు ఒక జాబితాను వాస్తవంగా తయారు చేసినట్లయితే, పరిస్థితి ఎలా ఉంటుంది? ఇదే విధమైన జాబితాను మనము మన పిల్లల గూర్చి తయారు చేసినట్లయితే, ఇది ఎలా వుంటుంది? ఇట్టి జాబితా ఎంతో పొడవైనది మరియు వివరణాత్మకమైనదై యుంటుంది గనుక దానిని ఎవరును చదువలేరు. బైబిలు సంబంధమైన అధికారమును ఇటువంటి దృష్టికోణంలో చూచువారు జాగ్రత్తగా ఆలోచించడం లేదని అర్థం; వారి తర్కము కేవలము వారి ఊహాగానాలపై ఆధారపడి యుంటుంది, దాని గూర్చిన వ్యతిరేకార్థము లేఖనములలో నిర్దిష్టముగా పేర్కొనబడలేదు గనుక అట్టి అభ్యాసము అంగీకరింపదగినదని మనము అనుకొనలేము. "ఇది మనలను ప్రతి సత్కార్యమునకు సన్నద్ధులనుజేయుటకు దేవుని వాక్యము చేత అధికారమియ్యబడినదైయున్నదా?" అని మనలను మనము ఎల్లప్పుడు ప్రశ్నించుకొనవలెను (2 తిమోతి 3:16, 17 చూడుము). నిర్దిష్టమైన వాజ్ఞ్మాలము, అంతర్భావము, లేదా పూర్వ నిర్దేశము చేత అధికారమియ్యబడనిది ఏదైనా, అది మానవులు ఆవిష్కరించుకున్నదవుతుంది.

మనుష్యులు కల్పించిన విషయాలను కొందరు సంఘారాధనలలోనికి తమ సొంతగా ప్రవేశపెట్టారు, ప్రతి అభ్యాసము విషయంలో లేఖానానుసారమైన అధికారం ఉండవలెనని స్వాధికారంతో అడిగిన వారిని బలవంతముగా బయటకు వెళ్లగొట్టారు. సంఘారాధనల్లో సంగీత వాయిద్యములను ఉపయోగించుట ఒక సర్వసాధారణమైన సంగతై యున్నది. యాంత్రికమైన సంగీత వాయిద్యములను ఉపయోగించవచ్చునను అధికారమును ఎవరు కనుగొనలేరు ఎందుకనగా ఈ విషయమునకును సంఘారాధనలకును గల సంబంధం గూర్చి క్రొత్త నిబంధన బొత్తిగా ఏమియు సెలవిచ్చుట లేదు. దీని గూర్చి పాత నిబంధన ఆజ్ఞాపించినది (2 దినవృత్తాంతములు 29:25), కాని క్రొత్త నిబంధన సంఘం బహిరంగ ఆరాధనల్లో సంగీత వాయిద్యములను ఎన్నడు ఉపయోగించలేదని చరిత్రకారులు చెప్పుచున్నారు.

సంఘారాధనల్లో సంగీత వాయిద్యములను ఉపయోగించుట అనేక ప్రొటెస్టాంటు సంఘాల్లో పంతొమ్మిదవ శతాబ్దములో సహితం వివాదాస్పదమైన విషయమయ్యింది, కాని అది నెమ్మదిగా అనేక శాఖోపశాఖల్లో చోటు చేసుకున్నది. మనము కూడ మన చుట్టూరనున్న జనాంగముల వలె ఉండవలెనని మొరపెట్టకుందము (1 సమూయేలు 8:5)! సంగీత వాయిద్యములు తరచుగా దేవుడు ఆజ్ఞాపించిన తీరులో సాగుచుండు సంగీతమును కప్పిపుచ్చును. సంఘ సమావేశములో, కీర్తనలతో ఉపదేశించుకొనుచు హెచ్చరించుకొనుడనే ఆజ్ఞను పాటలు పాడుచుండువారు మాత్రమే పాటిస్తున్నారు (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16).

7:12-14లో గల విషయమేమై యున్నది? "ఒక గోత్రమును దేవుడు నిర్దిష్టముగా పేర్కొన్నందు వలన, అధికారములేని ఏ గోత్రమైనను ఆమోదింపబడదు." బైబిలు ఏ విషయంలో మౌనముగా ఉంటుందో, ఆ విషయములో మనము కూడ మౌనముగా

ఉండవలెను. దేవుని వాక్యము మౌనము పాటింపబడు సూత్రము, లేక అధికారములేని నియమముతో నిండియున్నది. అన్యజనులైన క్రైస్తవులు సున్నతి నొందవలెనను విషయంలో యూదామతవాదులు పొరపాటు చేయుచుండిరి ఎందుకనగా అపొస్తలులు ఇటువంటి బోధ గూర్చి "ఏ ఆదేశమైనను" ఇవ్వలేదు (అపొస్తలుల కార్యములు 15:24). దానిని నిషేధించడానికి అపొస్తలిక మౌనము సరిపోయింది.

గ్రంథ పాఠములోని ఈ అన్వయము గూర్చి యోచించండి. నోవహునకు గోఫెరు కర్రతో ఓడను నిర్మించవలెనని సెలవియ్యబడింది; ఇతరమైన దేనికిని అధికారమియ్యబడలేదు, గనుక అతడు ఇతరమైన ఏ కర్రనైనను ఉపయోగించుటకు సాహసించలేదు. బైబిలు అధికారమును నిర్ధరించుటకు ఈ రోజుల్లో మనము ఇదే విధానమును అనుసరించవలసి యున్నది. దేవుడు "కర్ర" యొక్క ఉత్పత్తి విషయికమైన పదమును ఉపయోగించి యుండినట్లయితే, నోవహు ఏ కర్రనైనా ఉపయోగించెడివాడే. ఈ విధమైన తర్కమును కొందరు ఆక్షేపించుదురు, కాని హెబ్రీ పత్రిక రచయిత ఉపయోగించినది ఈ విధమైనదే. దేవుని మౌనము పట్ల పాటింపబడవలసిన మర్యాద నేడు సహితం వర్తిస్తుంది. "వారి సంఘారాధనల్లో *సంగీతము ఉండినది*" అను మాటలతో క్రొత్త నిబంధన ఒక ఆజ్ఞను లేదా ఒక ఉదాహరణమును జారీచేసి యుండినట్లయితే, మనకిష్టమైన సంగీతమును మనము కలిగియుండవచ్చు. ఏది ఏమైనా, ఆరాధనల్లో ఉపయోగింపబడు సంగీతమునకు సంబంధించిన క్రొత్త నిబంధనలోని తొమ్మిది వాక్యభాగములు పాటలు పాడుటను మాత్రమే పేర్కొనుచున్నవి.[56] మన సంగీతము *a cappella* ఇటలీ దేశ భాషలో నుంచి ఉత్పత్తియైన పదము, "చిన్న ప్రార్థనాలయము శైలిలో" అనేది దీని అక్షరార్థమై యున్నది – మాత్రమే అయియుండవలెనని అధికారమిచ్చుచున్నది. మనము ఒక్క సంగీత వాయిద్యమును, హృదయమును ఉపయోగిస్తూ దేవునికి "పాటలు" పాడవలసి (*psallō*) యున్నది (ఎఫెసీయులకు 5:19–21).

**"మన ప్రభువు" (7:14)**

14వ వచనంలో "మన ప్రభువు" అని నిర్దిష్టముగా గుర్తింపబడుచున్నవాడు యేసు క్రీస్తని స్పష్టమవుతుంది. యేసు కీర్తనలు 110:1లోని ప్రవచనములో పేర్కొనబడిన రెండవ "ప్రభువై" యున్నాడని పేతురు ధైర్యముతో రూఢిపర్చుచున్న (అపొస్తలుల కార్యములు 2:34, 35లో ఉల్లేఖింపబడి యున్నది) దాని ఆధారంగా, ఆయన మన జీవితములకు ప్రభువై యున్నాడని మనము ఆయనను గుర్తించవలసి యున్నది. ఏది ఏమైనా, మనము తండ్రియైన దేవునికి, పాత నిబంధనలోని ప్రాథమిక "ప్రభువు" అయియున్నవానికి ఈ "ప్రభువు" ద్వారా ప్రార్థన చేయుదము. యేసు క్రొత్త నిబంధనలోని ప్రభువై యున్నాడు.[57]

మనము ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట ద్వారా మనము యేసును మన జీవితములకు ప్రభువుగా చేసికొనవలసియున్నది (రోమీయులకు 12:1, 2) మనము ఇలా చేసినప్పుడు, "దేవుని చిత్తమేమిటో" యని *పరీక్షించి* తెలిసికొనవలసిన గొప్ప లక్ష్యమును నెరవేర్చుదుము (రోమీయులకు 12:2). మన ప్రభువును సేవించుటలో గల ఆశ్చర్యకరమైన ఆనందమును మనము అనుభవిస్తూ ఇతరుల ముందు రుజువుపర్చుదుము. ఆయన నీ జీవితమునకు ప్రభువై యున్నాడా? నీవు దీనిని పరీక్షించి తెలుసుకున్నావా? మన విశ్వాసమును సరైన విధంగా కాపాడుకొనుట ద్వారా ఇతరులను క్రీస్తు నొద్దకు నడిపించునట్లు

సమర్థులమై యుండుటకుగాను, మనము "మీలో (మనలో) ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును (మనలను) హేతువు అడుగు ప్రతివానికిని సాత్వీకముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ (మన) హృదయముల యందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి ..." (1 పేతురు 3:15-16). క్రీస్తు మన జీవితములకు ప్రభువై యున్నప్పుడు, మనకు అత్యావశ్యకమైయున్న సమాధానము కలిగియుందుము. ధైర్యముతో జీవితములో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనుటకు ఆత్మవిశ్వాసము గలవారమవుదుము మరియు మన విశ్వాసము బలహీనపడినప్పుడు అవసరమగు శక్తిగలవారమవుదుము. క్రీస్తు, పరిశుద్ధపరచబడినవాడు, మన హృదయములను ఏలుచుండు ప్రభువైనట్లయితే, మనకు అవసరమైయున్న మరియు మనము కోరుకొనుచుండు "సమృద్ధియైన కృప" మనదవుతుంది (అపొస్తలుల కార్యములు 4:33). ఇప్పుడు సహితం అపారమైన కృప మన విధితమౌతుంది.

**దేవుని యొద్దకు వచ్చుట (7:19)**

మనము దేవుని సమీపింపవలెనని ఆజ్ఞాపింపబడుతున్నాము (యాకోబు 4:8). ఆయన ఇదివరకే మనకు సమీపముగా వచ్చియున్నాడు; గనుక మన వంతుకు మనము చేయుటకు గల తరుణమును నిరాకరించకూడదు. మనము ఆయన యెడల ప్రతిస్పందించినట్లయితే ఆయన మనకు మరింత సమీపముగా వచ్చునని యాకోబు తన భావమును తెలుపుతున్నాడు. మత్తయి 11:28-30లో గల గొప్ప ఆహ్వానము మనకు దేవుడిచ్చినదై యున్నది, క్రీస్తు ద్వారా మనము ఆయన యొద్దకు వెళ్లవలెనని ఆయన కోరుచున్నాడు. ప్రకటన 22:17లో గల ఆజ్ఞకు మనము లోబడవలసి యున్నది: "దప్పిగొనిన వానిని రానిమ్ము ..."

ఒకనిని దేవుని నుంచి దూరంగా ఉంచేవి కనీసం రెండు విషయాలున్నాయి. మొదటిది, పాపము. పరిశుద్ధుడైన మన దేవుని స్వభావమే పాపి ఆయన సన్నిధి లోనికి రాగల ప్రవేశమును నిరాకరించుచున్నది (యోషయా 59:1, 2; ప్రకటన 21:27). మానవులు దీనిని అవగాహనకు తెచ్చుకొనుచున్నారు. రెండవది, *భయం.* ఆత్మలోని దోషముతో దేవుని యెదుటికి వచ్చుటకు మనలో దాదాపుగా స్వతఃస్సిద్ధమైనదైయున్న అవగాహన మనకు భయమును కలుగజేయుచున్నది (యెషయా 6:5). యెషయా దేవుని మహిమను చూచినప్పుడు అతడు "అపవిత్రమై" ఉన్నానని ఎవరైతే దేవుని వాక్యము ద్వారా తెలుసుకుంటారో, వారు మరణమును ధైర్యముతో ఎదుర్కొనగలరు (హెబ్రీయులకు 2:14, 15). సదాకాలములో, విశ్వాసముతో నిండియున్న హృదయముగలవాడై, ఇంటికి వెళ్లి దేవునితో కూడ ఉండుటకు ఒకడు సంపూర్తిగా సిద్ధపడినవాడై యుండగలడు ఎందుకనగా వాడు అట్టి భయమును జయించి యున్నాడు మరియు పరలోకమందున్న తన తండ్రికి సన్నిహితముగా ఉండవలెనని వాడు కోరుకొనుచున్నాడు.

**కట్టుబాటుతో కూడిన సున్నతి (7:20-22)**

అన్యజనులై యుండిన క్రైస్తవులు తప్పనిసరిగా సున్నతి పొందవలెనని ఆదేశించుటకు ప్రయత్నించిన యూదామతవాదుల గూర్చి గలతీయులకు 5:1-5 మరియు రోమీయులకు 2:25-28 బోధించుచున్నవి. ఇట్టి చర్యను పౌలు ఖండిస్తూ, ధర్మశాస్త్రములోని ఏదైన

ఒక్క భాగము బలవంతముగా అమలు చేయబడినట్లయితే, దేవుని నుంచి నీతిమత్త్వము ఆపాదింపబడునట్లు ధర్మశాస్త్రమంతయు అనుసరింపబడవలెనని ఒకడు సహేతుకముగా చెప్పగలడని చూపించాడు. అదే విధంగా, ధర్మశాస్త్రములోని ఏదైన ఒక్క భాగము నెరవేర్చబడింది గనుక, సున్నతి గూర్చిన అంశము పేర్కొనబడవలసిన అవసరం లేదు. ఈ విషయం ఇదివరకే అన్యజనులైన క్రైస్తవుల గూర్చి వ్రాయబడిన ఇంతకు మునుపటి రచనలలో పరిష్కరింపబడింది.

**శ్వాశ్వతకాల యాజకత్వము (7:20–22)**

క్రొత్త నిబంధన యాజకత్వము గూర్చి ఆయన పశ్చాత్తాపపడడని దేవుడు ప్రమాణం చేసాడు. క్రీస్తు తరువాత ఒక క్రొత్త "ప్రవక్త" చేత నడిపింపబడిన తరువాతి పద్ధతికి ఇది తావిచ్చుట లేదు. సరికదా, అహరోను యాజకత్వముగాని లేదా మెల్కీసెదెకు క్రమము చొప్పున గల యాజకత్వముగాని పునఃరుజ్జీవింపజేయబడుటను ఎవరును సమర్థింపజాలరు. ఈ రెండు వేల సంవత్సరములలో లేఖనముల సిద్ధాంతము ఏమీ మారలేదు.

ఈ విషయంలో, ఎన్నడును "దేవుడు పశ్చాత్తాపపడడు" అనే దేవుని ప్రణాళిక ఆయన అబ్రాహామును ఆశీర్వదించుచునే యుండునను ఒక మార్గమును సూచించుచున్నది. భౌతికమైన గొప్ప ఆశీర్వాదములు అనుగ్రహింపబడవలెనని ఉద్దేశింపబడినప్పటికిని, అన్నిటి కంటె గొప్ప ఆశీర్వాదము ఆత్మసంబంధమైనదై యుండింది. విశ్వాసుల పితామహుడుగా (రోమీయులకు 4:16 చూడుము), దేవుని ఆశీర్వాదములను అబ్రాహాము సంఘము ద్వారా పొందుచునే ఉన్నాడు. దీనికి తారతమ్యముగా, భూప్రదేశములకు సంబంధించి ఇశ్రాయేలీయుల విషయంలో, ఒక జాతి ప్రజగా లేదా ఒక జనాంగముగా, వారి భూప్రదేశము వారికి పునఃరుద్ధరింపబడుటకు నెరవేరని బైబిలు సంబంధమైన వాగ్దానములు ఏమియు మిగుల లేదు.

**మరొకరి కొరకు జామీను (7:20–22)**

నూతనమైనది మరియు అతీతమైన నిబంధన కొరకు హెబ్రీయులకు 7:20–22 యేసును ఒక "పూటకాపుగా" సూచిస్తుంది. ఒకడు తాను తీసుకొనిన ఋణమును తిరిగి చెల్లించని పక్షంలో, వాని పక్షాన మరొకడు జామీనుగా నిలిచియుండు ఒక సామాన్యమైన వాడుకను గ్రీకు – రోమనుల సాంప్రదాయము ప్రవేశపెట్టినది. యేసు, మన పూటకాపుగా. దేవుని యెడల మనకు గల కర్తవ్యములు నెరవేర్చబడుననే అభయ మొసగుచున్నాడు.

దేవుడు మన యెడల చేసిన వాగ్దానముల విషయంలో ఆయన ఎన్నడును మాటతప్పడని యేసు మనకు హామీ ఇచ్చుచున్నాడని కూడ ఈ వాక్యభాగము అర్థమీయవచ్చు. దేవుడు మనకిచ్చిన మాటను నిలబెట్టుకొనడని మనము నమ్మియున్నట్లయితే, మనము క్రీస్తు వైపు తిరుగవచ్చు, దేవుడు చేసిన ప్రతి వాగ్దానము నెరవేరునని ఆయన మనకు హామీ ఇచ్చుచున్నాడు. ఎవ్విధంగానైనను, అది దేవుని నుంచి మనము గొప్ప గొప్ప ఆశీర్వదములను పొందగలుగుట గూర్చిన ఒక గంభీరమైన ఆలోచనయై యున్నది.

**అభయముతో కూడిన ఇచ్చుచున్న నిబంధన (7:20-22)**

మరింత శ్రేష్ఠమైన నిబంధన గూర్చి యేసు మన పూటకాపై యున్నాడు. హామీ, లేక జామీనుకు సంబంధించినది హృదయమును తాకెడు కథ ఒకటి బైబిలులో కలదు. బెన్యామీను విషయంలో తాను జామీనుగా నిలుస్తున్నాడని యూదా తనను తాను ప్రకటించుకున్నాడు; ఐగుప్తు దేశంలో నుంచి బెన్యామీను తిరిగి ఇంటికి క్షేమంగా వచ్చునని అతడు తన తండ్రికి హామీ ఇచ్చాడు (ఆదికాండము 43:8, 9). యూదా, "నేను అతని తిరిగి నీ యొద్దకు తీసికొనివచ్చి నీ యెదుట నిలువబెట్టని యెడల, ఆ నింద నా మీద ఎల్లప్పుడు ఉండును" అని పలుకుతున్నాడు. యేసు మనకనుగ్రహించుచున్న దానికి ఇది ఎంత అసమానమైన ముందుఛాయయై యున్నది కదా! నిజానికి, యేసు, "నశించుచున్న ఈ ఆత్మలను నీవు ఎంతగానో ప్రేమించుచున్నావు గనుక వారి కొరకు నేను భూలోకమునకు వెళ్తాను, అత్యంత అవమానకరమైన మరియు బాధాకరమైన మరణమును సిలువపై అనుభవిస్తాను. వారిని రక్షించుటలో నీవు న్యాయమైనవాడవై యుండునట్లు నిర్దోషినైన నేను దోషుల పక్షాన మరణించడం ద్వారా నేను వ్యక్తిగతముగా ఒక విమోచన మార్గమును సమకూర్చుదును. నేను వారి నిందను నిరంతరము భరిస్తానని నేను నీకు హామీ ఇస్తున్నాను" అని తన తండ్రితో చెప్పును (రోమీయులకు 3:23-26). న్యాయసమ్మతమైన దేవుని షరతులను మనమెన్నడును పూరించజాలము, కాని యేసు పూరించగలడు మరియు పూరించాడు. ఇప్పుడు, ఆయనకు మన యెడల గల ప్రేమనుబట్టి, ఆయన వాంఛించుచుండినట్లే, మనలను రక్షించుటలో, దేవుడు నీతిమంతుడై యుండును (యోహాను 3:16). దేవుడు చేయు సమస్తము న్యాయసమ్మతమైనదే అనేది ఈ విధానములో గల ఆశ్చర్యమై యున్నది. ఆయన అన్యాయముగా ప్రవర్తింపజాలడు.

**పరిచారమునకు అనర్హుడుగా పరిగణింపబడెను (7:24, 25)**

ఆయన సాధ్యమైనంత మేరకు మహోన్నతమైన నైతిక గుణగణముగలవాడై యుండుట, యేసు మెల్కీసెదెకు క్రమము ప్రకారము యాజకుడై యుండుటకు అవసరమైన అర్హతయై యుండింది. ఒకడు సరైన వంశావళిగలవాడై యుండి యాజకత్వమునకు తిరస్కరింపబడుటకు యూదుల ధర్మశాస్త్రము మరియు సాంప్రదాయములో 142 కారణములుండినవి. ఇవన్నీ భౌతికమైనవి మరియు వాని అంతరంగ స్వభావము లేదా గుణగణముతో సంబంధము లేనివై యుండినవి. అతని పైరూపము ఎలా ఉన్నది, వస్త్రధారణ ఎలా ఉన్నది, తన వెంట్రుకలు ఎలా కత్తిరించుకున్నాడు, మొదలగునవన్నీ ఎంతో ప్రాముఖ్యమైన విషయాలై యుండినవి. యాజకుడుగా నియామకము చేయబడుటకు వాడు ఎన్నో శిష్టాచార సంబంధమైన విషయాల గుండా వెళ్లవలసి యుండింది.

ఈ నియమముల బాహ్య స్వభావము మానవులను దేవుని యొద్దకు తీసికొనివచ్చి వారిని పాపము నుంచి పవిత్రులనుగా చేయుటలో ధర్మశాస్త్రము విఫమయ్యిందనే సత్యమును కొట్టవచ్చినట్టు కనుపర్చింది. ధర్మశాస్త్రములోని నియమ నిబంధనలు మరియు ఆరాధనా స్వభావమంతయు బాహ్యసంబంధమైనదై, కంటి చూపు, వాసన చూచుట, వినగలుగుట, మరియు తాకగలుగుట అనే భౌతిక ఇంద్రియ శక్తులపై ఆధారపడి యుండింది. బూరలు ఊదుట మరియు ప్రధాన యాజకుడు ధరించిన అందమైన వస్త్రములకును వాని

హృదయము లేక ఆత్మకును ఎటువంటి సంబంధం లేదు.

అసలు విషయాన్ని వదిలిపెట్టి ఛాయయై యున్న దానిని అవలంబించవలెనని యూదులైన క్రైస్తవులలో కొందరు ఆశించారు (హెబ్రీయులకు 10:1), కాని ఆరాధించువాడు దేవుని యొద్దకు చేరుటకు ఈ ఛాయ వానిని అర్హునిగా చేయలేకపోయింది. మానవుని అవసరతలకు ఆత్మసంబంధముగా చాలనివి, ధర్మశాస్త్రములో లెక్కలేనన్ని భౌతిక పరిమితులుండినవి. ఛాయకును అసలు విషయానికిని మధ్య గల తేడాను చూడలేకపోవుట ఎంత విషాదాంతమైన విషయమై యున్నది కదా![58] ధర్మశాస్త్రము మానవుని పాపమును మరియు వాని వైఫల్యమును చూపించినది, కాని ప్రజలను యేసు ఎత్తగలిగినంత ఉన్నత శిఖరాలకు అది ఎత్తలేకపోయింది.

**యేసు మరియు మన సమస్యలు (7:25)**

పాపము, మరణము, మరియు సాతాను వలని శోధనలనే మన సమస్యలతో యేసు వ్యవహరించు తీరు అబ్బురమును కలుగజేయు విషయమై యున్నది. ఇవన్నీ మన ముందు ఎల్లప్పుడు ఉంటున్నవి. మనము అనుమతించాలేగాని సాతాను మనలను శోధిస్తూనే ఉంటాడు. మన కష్టనష్టములను మనము ప్రతి దినము యేసు మీద వేయవలెను (ఫిలిప్పీయులకు 4:4–8), ఆయన మన కొరకు విజ్ఞాపనము చేయును. ప్రీతిగల మన యేసు ఎంతో గొప్ప మిత్రుడు! ప్రతి దిన ప్రార్థనలు మరియు విధేయత ద్వారా మనము యేసుతో వాస్తవముగా అభివృద్ధి చేసికొనగల సన్నిహితమైన స్నేహమును నీవు ఒకసారి ఊహించుకొనగలవా? అది దాదాపుగా మన అవగాహనకు అందని మహిమాన్వితమైన ఆలోచనయై యున్నది, అట్లయినప్పటికిని మనము విశ్వాసముతో ఆయనతో కూడ సహకరించినప్పుడు అది సాధ్యమవుతుంది (1 పేతురు 1:3–5). క్రైస్తవ సద్గుణములను మన జీవితములకు కలుపుకొనుచుండు ప్రక్రియ ఇప్పటి మరియు నిత్యత్వపు రక్షణ గూర్చి సంపూర్ణమైన అభయమును సమకూర్చుతుంది (2 పేతురు 1:5–11 చూడుము).

క్రీస్తు మన సమకాలీనుడుగా జీవించుచున్నాడు, లేనట్లయితే ఆయన మనకు మధ్యవర్తిగాను మన ప్రధాన యాజకుడుగాను పనిచేయలేడు. పాపమనే మన సమస్య విషయములే యేసు మనకు సహాయపడుచుండగా, తెలివియందును మరియు విశ్వాసములోను ఎదుగడానికి ప్రయాసపడకుండా పాపము చేయవలెనను కోరికను మనము జయించలేము (1 పేతురు 2:1–3; 2 పేతురు 3:18). మనము చేయు ప్రార్థనల ద్వారా మనకు "సమయోచితమైన సహాయము కొరకైన కృప" ప్రాప్తిస్తుంది (హెబ్రీయులకు 4:16), కాని మనము శోధనలో నుంచి బయటపడే మార్గమును వెదకుటకుగల మన అవసరతను ఇది తొలగించదు (1 కొరింథీయులకు 10:13).

"ఏంచేయాలండీ, అది నా స్వభావం. నేను ఎన్నటికీ మారలేను" అంటూ కొందరు తమ పాపిష్టి జీవితశైలి గూర్చి చెప్పుచుందురు. ఘోరాతిఘోరంగా దుర్నీతిపరులై యుండినవారు సహితం మార్పునొందారని పౌలు తెలియజెప్పుతున్నాడు (1 కొరింథీయులకు 6:9–11). పనికిమాలిన దుర్నీతికి సంబంధించి లైంగికపరమైన వక్రబుద్ధి మరియు పేరాస నుంచి కొరింథీ పట్టణస్థులు రక్షింపబడినట్లయితే, ఈనాడు ఇటువంటి వారిలో కొందరు మార్పునొందరని ఎవరు చెప్పగలరు? మనుష్యులను నిరుత్సాహముతో కూడిన

నిరాశాపరులను చేయుటకుగాను సాతాను ఈ అబద్ధాన్ని ఉపదేశిస్తుంటాడు. యేసు మనకు నిరీక్షణ కలుగజేయును మరియు మనలను నిరుత్సాహముతో కూడిన నిరాశ నుంచి కాపాడును.

మనము పలుమార్లు పాపము చేయవచ్చు, కాని యేసు తన రక్తమును మరొక పర్యాయం కార్చాడు లేక ఆయన సిలువపై అనుభవించిన శ్రమను తండ్రికి గుర్తు చేసాడనే అభిప్రాయం ఈ వ్యాయ భాగము ఆధారంగా సమర్థింపబడనేరని ఒక కట్టుకథయై యున్నది. ఈ దృష్టికోణం "మాస్"ను (రోమన్ కథోలిక్కుల ప్రభురాత్రి భోజన సంస్కారమును) సమర్థించడానికి ప్రయత్నిస్తుంది. కాని ఇది లేఖానానుసారమైనది కాదు. యేసు తనను తాను ఉపేక్షించుకొనడం ఆయన యొక్క ఇష్టపూర్వకమైన మరణములో వ్యక్తము చేయబడింది, అది సకల కాలముల కొరకై ఒక్కసారే అర్పింపబడిన అర్పణయై యుండిందిస(హెబ్రీయులకు 9:27, 28). యేసు తన తండ్రితో ప్రత్యక్ష సంబంధము కలిగియుంటాడు, కాని యేసు యొక్క బలియాగము గూర్చి మానవులకు గుర్తు చేయాల్సిన విధంగా, దేవునికి గుర్తు చేయాల్సిన అవసరం లేదు.

**ఏ పాపములేని యాజకుడు (7:26)**

ప్రార్థనా ప్రకరణమును అనుసరించు సంఘములు ప్రత్యేక యాజకులను కలిగియుండును, వారు తమ పాపములను ఒప్పుకొను, సంఘ సభ్యుల పక్షమున దేవుని యొద్దకు వెళ్లుదురని భావింపబడుతుంది. మనము పాపము చేసినప్పుడు, అసంపూర్ణుడు మరియు మానవుడునైన ఒక యాజకునికి మనము మన పాపమును ఒప్పుకొనవలసిన అవసరం లేదు. క్రీస్తునందున్న మనము మరియు క్రీస్తు ద్వారా తండ్రి యొద్దకు చేరగల మనము మన ప్రధాన యాజకుడు తిరుగు లేకుండా నమ్మదగినవాడై యున్నాడనే హామీ కలిగియున్నాము. ఆయన నిర్మలుడు మరియు పరిశుద్ధుడు. మనము ఆయనయందు నమ్మకముంచిన ఆత్మవిశ్వాసంగలవారమై యుండుటకు ఆయన యోగ్యుడై యున్నాడు మరియు మనలను సంపూర్ణముగా విమోచించుటకు శక్తిగలవాడైయున్నాడు. ఇట్టి గొప్ప కార్యభారము నిమిత్తమై ఏ మానవుడైనను సరిపోడు.

క్రీస్తు "నిందారహితుడు." ఆయన తీర్పులు ఎంత అన్యాయమైనవై యుండినవి కదా! దేవదూషకుడని ఆయన మీద మోపబడిన నేరమునుబట్టి ఆయన దోషి యని న్యాయాధిపతులు ప్రకటించారు. పిలాతు ఒక మినహాయింపై యున్నాడు, అతడు యేసు నిర్దోషత్వమును గుర్తించాడు (లూకా 23:4, 13-16, 22); కాని రాజకీయ స్వార్థమునకు లొంగిపోయాడు. మన దోషమును యేసు తనపై వేసుకున్నాడు మరియు ఆయన తన మరణము ద్వారా మనకు ఆత్మసంబంధమైన స్వస్థత కలుగజేసాడు (1 పేతురు 2:22-24; 3:18). ఆ దృశ్యము "న్యాయవంతుడు" "అన్యాయస్థుల" కొరకు మరణించినదై యుండింది. సకల విషయములలో ఆయన గుణగణము స్వచ్ఛమైనదే.

**ప్రత్యేకముగా ఉన్నవాడు, అట్లయినను ఒక స్నేహితుడే (7:26)**

ఆయన జీవితము మరియు స్వభావములో, యేసు పూర్తిగా భిన్నమైనవాడై మరియు "పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడునై" యుండెను. అదే సమయంలో, ఆయన

మన గూర్చి కలిగియున్న చింతనుబట్టి, ఆయన పాపుల స్నేహితుడై యున్నాడని తనను తాను రుజువుచేసికోడానికి ఆయన చేయవలసినదంతా తన శక్తి కొలది చేసాడు. ఆయన "సుంకరులతోను పాపులతోను కలిసి భోజనము చేయుచున్నాడని" ఎగతాళిగా నిందింపబడ్డాడు (మత్తయి 9:11), ఇది ఆయనను వ్యతిరేకించుచుండిన వారికి బహు భయంకరమైన విషయమయ్యింది. యేసు ఇట్టి అపవాదును తిరస్కరించలేదు; వాస్తవానికి ఆయన వారితో కూడ ఉండుటయే ఆయన ఈ లోకమునకు వచ్చుటలో గల ముఖ్య ఉద్దేశమై యున్నదని ఆయన చెప్పాడు (మత్తయి 9:12, 13). ఆయన వారి వలనే, ఇట్టి సహవాసమునుబట్టి చివరకు వారి వలెనే మత్తెక్కినవాడై యున్నాడని నిందింపబడ్డాడు (మత్తయి 11:19).

మనము కూడ, పాపులకు స్నేహితులమై యుండవలెను - కాని వారి పాపిష్టి పనుల్లో పాల్గొనునంతగా కాదు. మనము యేసు వంటి వారము కాము; మనము దుష్టుల సహవాసంలో చేరినప్పుడు మితిమీరి శోధింపబడవచ్చు. యేసు చేయగలిగిన విధంగా మనము మనతో కూడ ఉండు గుంపును దైవభక్తిగల మన ప్రభావము చేత నడిపించలేకపోవచ్చు. ఒకసారి నాకొక యౌవనుడు పరిచయమయ్యాడు. పరిచర్య చేయుటకు శిక్షణ పొందాలని అతడు ఒక క్రైస్తవ కళాశాలలో చేరాడు. పేరుగాంచిన బోధకుడయ్యాడు. కొంత కాలం గడిచిన తరువాత, మరొక పర్యాయం అతని మాటలు విన్నాను. ఒక కళాశాలలోని విద్యార్థులను తన మాటలతో ఆనందపరవశులనుగా చేస్తున్నాడు. వారిని క్రీస్తు నొద్దకు నడిపించవచ్చు కదా అనే ఆశతో, రాత్రి వేళల్లో కప్పు కాఫీ త్రాగడానికి అతడు వేశ్యల యొద్దకు వెళ్లుచుండెడివాడని చెప్పాడు. ఆ సమయంలో నాలో నేను, "ఇటువంటి కార్యభారము కొరకు నీవు యింకా చాలా యౌవనుడవేనయ్యా. నీవు నీ కుటుంబాన్ని మరియు నీ ఆత్మను ప్రమాదకరమైన పరిస్థితిలోనికి పడవేస్తున్నావయ్యా" అని అనుకున్నాను. ఇంతలోనే ఆ యౌవనుడు తన భార్య నుంచి విడాకులు తీసుకున్న విషయాన్ని చెప్తుంటే బాధతో విన్నాను. "పాపుల స్నేహితుడై" యుండాలని అతడు ఆశించినది మంచిదే కాని అది మితిమీరిపోయింది, మరియు అతడు తనకు తాను హాని కలిగించుకున్నాడు. మనము సందర్భశుద్ధితో కూడిన విచక్షణను ప్రయోగించాలి. మనము "దుర్నీతి నుంచి దూరముగా పారిపోవాలి" మరియు కొన్ని పర్యాయములు అటువంటి పనుల్లో మునిగి తేలుచుండు వారి నుంచి కూడ దూరంగా పారిపోవలసి యుంటుంది (1 కొరింథీయులకు 6:18). మనము శోధనలో నుంచి తప్పింపబడుటకు దేవుడు నిజముగా మార్గమును సమకూర్చును (1 కొరింథీయులకు 10:13), కాని మనము దాని నుంచి దూరముగా గాక దాని దగ్గరకే పరుగెత్తినప్పుడు ఆయన సమకూర్చడు.

**లంగరునే అంటిపట్టుకొని యుండుము**

మనము *దేవుని వాక్యము నుంచి కొట్టుకొనిపోవుటకు* మొదలుపెట్టినట్లయితే (2:1-4), *అదే వాక్యమును మనము అనుమానించడానికి* కూడ ఆరంభిస్తాము (3:7-4:13). త్వరలోనే, మనము వాక్యము పట్ల మందమతులమైపోదుము (5:11-6:20). మరియు సోమరులైన విశ్వాసులమవుదుము. కొట్టుకొని పోకుండుటకు లంగరును అంటిపట్టుకొని యుండుటయే ఉత్తమమైన మార్గమై యున్నది!

సూచనలు

[1]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 129. [2]Ibid., 127. [3]Arthur W. Pink, *An Exposition of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 356. [4]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 127. [5]ఇందులో ఒక విధమైన చిహ్నాత్మక శాస్త్రము కలిసియుండవచ్చునని Gareth L. Reese సూచిస్తున్నాడు. (Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [Moberly, Mo.: Scripture Exposition Books, 1992], 104.) [6]"మూలపురుషుడు" అనే పదము ("పితరులు"; 4వ వచనం చూడుము) దేవుని అనుచరులై యుండి, వారి కుటుంబములకు మరియు ఇతరులకు యాజకులుగా పరిచారము చేయుటకు సమర్థవంతులను చేయవలెనని కోరుచుండిన తండ్రులతో వ్యవహరించిన ఒక సమయమును సూచిస్తుంది. దేవుడు నీతిమంతులైన అనేకమంది తండ్రులతో, లేదా నీతిమంతులై యుండగోరిన వారితో వ్యవహరించి యుండవచ్చు, మరియు ఆయన ఆ యా తండ్రులకు సత్యములను బయలుపర్చాడు. [7]Philo *On Drunkenness* 14. [8]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 249. [9]Josephus *Life* 1. [10]Moses Stuart, *A Commentary on the Epistle to the Hebrews* (London: William Tegg & Co., 1856), 391.

[11]దేవుడు "మహోన్నతుడు" అని చెప్పుకొనునప్పుడు, తక్కువ స్థాయిగల మరొక దేవుడున్నాడని అర్థం కాదు. [12]ఆ యా జనాంగములు యుద్ధములో కొల్లగొట్టబడిన దానిలో నుంచి దశమ భాగముల నిచ్చినవి. ఇది దేవుడిచ్చిన మూల ఆజ్ఞ నుంచి ఆ నోటా ఈ నోటా ప్రచలితమైన ప్రాచీన సాంప్రదాయమై యుండినదని Reese భావిస్తున్నాడు. (Reese, 104, n. 8.) ఇవ్విధమైన దశమభాగ కానుకల గూర్చి F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 140, and Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 343-44లో కూడ చర్చింపబడింది. [13]ఇశ్రాయేలీయులు లేవీయులకు తమ దశమ బాగము నిచ్చారు, ఇలా పుచ్చుకున్న లేవీయులు "దశమ భాగములోని దశమ భాగమును" యాజకులకిచ్చారు (7:5). దశమ భాగము గూర్చిన పాత నిబంధన నియమము లేవీయకాండము 27:30–33; సంఖ్యాకాండము 18:21, 24, 26–29; ద్వితీయోపదేశకాండము 12:17–19; 14:22; 26:12–14లో కలదు. యాజకులు మరియు లేవీయులు సమతుల్యమైనవారు కారు (లూకా 10:31, 32; యోహాను 1:19). [14]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 251, n. 7. [15]"ఆశీర్వాదము" అనే పదము చివరి రాత్రి భోజన సమయంలో రొట్టె మరియు గిన్నెను పట్టుకొని యేసు చేసిన విధంగా "కృతజ్ఞతతో కూడిన వందనములు చెల్లింపబడుచుండిన" అవగాహన చొప్పున ప్రయోగింపబడింది, ఇచ్చట "ఆశీర్వాదము" మరియు "కృతజ్ఞత" అనే పదములు పరస్పరము మార్చుకొనబడదగినవిగా ఉన్నట్టు అగుపిస్తుంది (మత్తయి 26:26; లూకా 22:19). [16]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 159. [17]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 99. [18]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 140. ఈ వ్యక్తీకరణము క్రొత్త నిబంధనలో మరెచ్చటను ప్రయోగింపబడలేదు. [19]Stuart, 396. [20]Albert Barnes, *Notes on the New Testament: Hebrews to Jude* (London: Blackie & Son, 1884-85; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1985), 159.

[21]Koester, 354. [22]"అతనికి (అనగా, రచయితకు) సకల విషయాల్లో యాజకత్వము పునాదియై యుండింది" (Neil R. Lightfoot, *Everyone's Guide to Hebrews* [Grand Rapids, Mich.: Baker Books, 2002], 95). [23]Bruce, 145. [24]James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 157. [25]ఈ పదజాలమునకు సంబంధించిన విభిన్నతలు మత్తయి 1:1; 9:27; 12:23; 15:22; 20:30, 31; మరియు 21:9, 15లో ప్రయోగింపబడినవి (మత్తయి 22:45; మార్కు 10:47, 48; 12:35; లూకా 1:32; 18:39 కూడ చూడుము). [26]Hughes, 259. [27]Donald A. Hagner, *Encountering the Book of*

*Hebrews: An Exposition*, Encountering Biblical Studies (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 102. [28]Milligan, 260. [29]Hughes, 264. [30]Milligan, 261.

[31]James Macknight, *A New Literal Translation, from the Original Greek of All the Apostolical Epistles with a Commentary and Notes* (Edinburgh: by the author, 1795; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1984), 539. [32]Bruce, 148. [33]"నిష్ప్రయోజనము" (7:18–19) అనే పదము NASBలో కొంచెము కఠినముగా ఉన్నట్టు అగుపిస్తుంది, ఏలయనగా అది ఉద్దేశింపబడిన తాత్పర్యమును అనగా, పాపము యొక్క స్వభావమును సూచించుట, ధర్మశాస్త్రము నెరవేర్చినది. ఏది ఏమైనా, నిత్య రక్షణను సూటిగా సమకూర్చుటలో అది "నిష్ప్రయోజనమయ్యింది." [34]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 82-83, n. దేవుడు పాపిని నీతిమంతునిగా దృష్టించునట్లు ఆయనను అనుమతించిన విషయం ఆరాధించువాని హృదయ వైఖరి ప్రాముఖ్యమైనదై యున్నంతగా బల్యర్పణ ప్రాముఖ్యమైనదై యుండలేదు, కాని ఇది కూడ పాపముల పరిహారము నిమిత్తమై చివరకు సంభవింపనై యుండిన క్రీస్తు మరణము దృష్ట్యా మాత్రమే చెప్పుకొనబడవచ్చు. [35]Macknight, 539. [36]Guthrie, 165. [37]Lightfoot, *Jesus Christ Today*, 145. [38]Brown, 134. [39]Josephus *Antiquities* 20.10.1. [40]Josephus *Against Apion* 1.22.

[41]William Barclay, *The Letter to the Hebrews*, 2d ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1957), 87. [42]Josephus *Antiquities* 20.10.1; *Wars* 4.3.7–8. [43]Reese, 119. [44]Bruce, 154. [45]ఆయన విజ్ఞాపనము చేయుచునే యుండునని ఇచ్చట ప్రయోగింపబడిన వర్తమానకాల తుమర్థము అర్థమిచ్చుచున్నది. (Lightfoot, *Jesus Christ Today*, 146-47.) [46]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 589. [47]Barclay, 89. [48]ఆత్మసంబంధమైన "అంధకారము"ను గూర్చిన రిఫరెన్సులతో బైబిలు సమృద్ధముగా నిండియున్నది (లూకా 1:79; 22:53; యోహాను 1:5; 3:19; 8:12; 12:35, 46; అపొస్తలుల కార్యములు 26:18; రోమీయులకు 2:19; 13:12; 2 కొరింథీయులకు 6:14; ఎఫెసీయులకు 5:8, 11; 6:12; కొలొస్సయులకు 1:13; 1 థెస్సలొనీకయులకు 5:4, 5; 1 పేతురు 2:9; 1 యోహాను 1:6; 2:8, 9, 11). [49]*Mishnah Yoma* 3.8. [50]Hughes, 275.

[51]Philo *Special Laws* 3.131. [52]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 127. [53]Bruce, 158-59. ఇటువంటి మనోగతులు అప్రమాణిక గ్రంథములకు సంబంధించిన రచనలు 2 Maccabees 7:37-40; 4 Maccabees 6:27-30; 17:22; 18:3, 4లో వ్యక్తము చేయబడినవి. [54]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 208. [55]Hughes, 279. [56]మత్తయి 26:30; మార్కు 14:26; అపొస్తలుల కార్యములు 16:25; రోమీయులకు 15:9; 1 కొరింథీయులకు 14:15; ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16; హెబ్రీయులకు 2:12; యాకోబు 5:13. [57]అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం తరువాత "ప్రభువు" అనే పదము మామూలుగా యేసు క్రీస్తును సూచిస్తుంది. మనము నిజముగా "ఒక్క ప్రభువునే" కలిగియున్నాము (ఎఫెసీయులకు 4:5). [58]This thought was suggested by James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 194-96 చేత ఈ ఆలోచన సూచింపబడింది.